



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 31, పేజీలు - 08

శనివారం, జులై 5, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## హిమాచల్‌లో జల ప్రళయం

**69 మంది బలి, రూ.400 కోట్ల ఆస్తి నష్టం**



**షిమ్లా (ప్రశ్న న్యూస్)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్నాయి. ఈ ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 69 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.

2లో..

## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా

**- భారత సైన్యం కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌ను చైనా తమ ఆయుధాలను పరీక్షించేందుకు ఒక ప్రయోగశాలగా మార్చుకుందని, అయితే కీలక సమయాల్లో ఆ ఆయుధాలు విఫలమవుతున్నాయని భారత సైన్యం సంచలన విషయాలు వెల్లడించింది. పాక్‌కు చెందిన 81 శాతం సైనిక సంపత్తి

2లో..

## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా



**- రాత్రికి రాత్రే 550 డ్రోన్లు, 11 మిసైల్స్ తో దాడి**

**కీవ్ (ప్రశ్న న్యూస్)** ఉక్రెయిన్ పై రష్యా మరోసారి బిగ్గెస్ట్ ఎటాక్ చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో పెను విధ్వంసం సృష్టించింది. 550 డ్రోన్ లు, 11 మిసైల్స్ తో విరుచుకుపడింది. కీవ్ తో పాటు ఇతర ప్రముఖ నగరాలే లక్ష్యంగా జులై 4న దాడులకు పాల్పడింది.

2లో..

## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

**- కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ నిర్వహించి తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, “50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ

2లో..

## స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తల

# గెలుపు బాధ్యత నాదే

**- గ్రూపు రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరించారు. నాయకులంతా ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కొత్త వచ్చిన వారితో ఎలాంటి సమస్య ఉండని వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని అందరికీ పదవులు వస్తాయని చెప్పుకొచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన సామాజిక న్యాయ సభలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా పాలన సాగుతోందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి కాంగ్రెస్ తప్పులు చేస్తే బద్నాం చేద్దామని చాలా మంది ఎదురు చూశారని అన్నారు. కానీ వారికి ఎక్కడా దొరక్కుండే ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. ఉద్యోగాల కల్పనలో కూడా ఎవరూ చేయని విధంగా చేశామని తెలిపారు. అన్నింటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని తెలిపారు.

2లో..



## మేం మద్దతిచ్చినా..

## పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

**- మోదీ, కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

- మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత ఎన్నికల్లో బీఆర్ఎస్ లేదా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఊహాగానాలు వినిపించాయి. కానీ కాంగ్రెస్ ఆ రెండు పార్టీలను ఓడించి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో

2లో..

## భూ సమస్యలపై

# చంద్రబాబు ఆగ్రహం

**- రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి**

- గత ప్రభుత్వం వల్లే భూ వివాదాలు పెరిగాయని విమర్శ
- తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీల పెండింగ్‌పై సీరియస్
- శాఖలో భారీ మార్పులు, టెక్నాలజీ వాడకంపై దృష్టి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభవార్త వినిపించారు. ఆగస్ట్ 15న రైతులకు కొత్త పాసు పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

2లో..

## ఆసుపత్రి నుంచే

# కేసీఆర్ రాజకీయ సమీక్ష

**- ప్రజా సమస్యలపై నేతలతో చర్చ**

- రాష్ట్రంలో రైతుల ఇబ్బందులు, సాగునీటిపై ప్రధానంగా ఆరా
- యూరియా కొరత, బనకచర్ల అంశంపై నేతల నుంచి ఫీడ్‌బ్యాక్
- సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతలు

2లో..



## ఏపీలో తక్షణమే

# రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. “ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వరరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది.

2లో..

## మళ్లీ 90 సీట్లతో

# మాదే అధికారం

**- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మళ్లీ 90 స్థానాల్లో గెలిచి అధికారం నిలబెట్టుకోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, దాంతోనే ప్రజల మద్దతు తమకు లభిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని చెప్పడానికి పదవుల పంపిణీనే నిదర్శనమని అన్నారు.

2లో..

## 2029లో వైసీపీ ఎలా అధికారంలోకి

# వస్తుందో చూస్తాం

**- వైసీపీకి పవన్ వార్నింగ్**

- మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
- రంపాలు, కుత్తుకలంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
- గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
- సామాన్యులను భయపెడితే సహించేది లేదని తేల్చిచెప్పిన పవన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రంపాలు తెస్తాం, కుత్తుకలు కోస్తాం వంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం,

2లో..



## నాలాలు పొంగొద్దు.. వరద ముంచెత్తొద్దు

**- వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన హైడ్రా కమిషనర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాలానగర్ ప్రాంతంలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. అధికారుల బృందం, కాంగ్రెస్ నాయకులతో కలిసి

2లో..

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

**- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో

2లో..



## 13 పార్టీలకు ఈసీ షాక్

**- షోకాజ్ నోటీసులు జారీ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయని రాజకీయ పార్టీలకు తమ గుర్తింపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి.




2లో..

# హిమాచల్‌లో జల ప్రళయం

రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విపత్తులో మండి జిల్లా అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. ముఖ్యంగా తునాగ్ సబ్-డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. "భారీగా వర్షం కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉంది" అని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర బలగాలు (ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్), పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా

# వాడుకుంటున్న చైనా

డ్రాగన్ దేశం సరఫరా చేసిందేనని స్పష్టం చేసింది. ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ ఇటీవల జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మనకు వాస్తవంగా ముగ్గురు శత్రువులు. అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలా సహాయం అందుతోంది. పాక్ వద్ద ఉన్న 81 శాతం సైనిక హార్డ్‌వేర్ చైనా నుంచి వచ్చిందే. తమ సైనిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేందుకు పాక్‌ను చైనా ఒక ల్యాబ్‌లా వాడుకుంటోంది" అని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పుడు, డీజీఎంఓ స్థాయి చర్చల సమయంలో భారత సైనిక వ్యూహాలకు సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ఎప్పటికప్పుడు ఇస్లామాబాద్‌కు చేరవేసిందని సింగ్ తెలిపారు. పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత క్షిపణులను అడ్డుకోవడంలో పాక్ వద్ద ఉన్న చైనా తయారీ హెచ్‌క్యూ-9, ఎల్‌వై-80 రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, 2020-2024 మధ్య చైనా ఆయుధ ఎగుమతుల్లో 63 శాతం ఒక్క పాకిస్థాన్‌కే చేరాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా-పాక్ సైనిక బంధంపై భారత సైన్యం నిశితంగా దృష్టి సారించింది.

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

ఈ దాడుల్లో 23 మంది గాయపడినట్లు సమాచారం. ఈ దాడులకు ఉక్రెయిన్ రాజధాని కీవ్ అల్లకల్లోలం అయింది. రైల్వే వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. భారీ స్థాయిలో భవనాలు, కార్లు అగ్నికి దగ్ధమయ్యాయి. ఉక్రెయిన్- రష్యా మధ్య గత మూడేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ పై వరుసగా బిగ్గెస్ట్ ఎటాక్స్ చేస్తోంది రష్యా. ఇటీవల 477 డ్రోన్ లు, 60 మిసైల్స్ తో ఉక్రెయిన్ పై ఊహకందని విధ్వంసానికి పాల్పడింది రష్యా. తాజాగా మరోసారి అదే స్థాయిలో బిగ్గెస్ట్ ఎటాక్ చేసింది రష్యా. ఉక్రెయిన్ రాజధాని కీవ్ పై 550 డ్రోన్ లు, 11 మిసైల్స్ తో విరుచుకుపడింది. జులై 4 తెల్లవారుజాము నుంచి దాదాపు 8 గంటలపాటు రష్యా దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ లక్ష్యంగా ఇటీవలి కాలంలో రష్యా భారీ స్థాయిలో దాడులు చేస్తోంది. దీంతో రాజధాని నగరంలోని దాదాపు 30 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా కీవ్ పై జరిపిన దాడుల్లో నగరంలోని రైల్వే ట్రాక్స్ పూర్తిగా ధ్వంసం అయినట్లు అక్కడి రైల్వే అధికారులు పేర్కొన్నారు. పలు రైళ్ల రాకపోకలను మళ్లించినట్లు తెలిపారు. కీవ్ లక్ష్యంగా రష్యా 550 డ్రోన్ లు, 11 మిసైల్స్ తో దాడులు చేసింది. గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించాం. కీవ్ లోని 10 జిల్లాలకు గాను 6 జిల్లాల్లో నష్టం వాటిల్లింది. డినిప్రో నది చుట్టు ప్రక్కల ప్రాంతాలు దాడులకు ధ్వంసం అయ్యాయి. అనేక ప్రాంతాల్లో డ్రోన్ శకలాలు పడిపోయాయి.

అని అక్కడి అధికారులు పేర్కొన్నారు. రష్యన్ బలగాలు కీవ్ పై రసాయనక దాడులు కూడా చేపట్టిందని ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని కిటికీలు మూసేసి ఇంట్లోనే ఉండాలని కీవ్ మిలిటరీ అధికారి తైమూర్ తెలిపారు. రష్యా దాడులకు కీవ్ లోని ప్రజలు ఆశ్రయం కోసం పరుగులు పెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. రష్యా ప్రయోగించిన ఆయుధాల్లో 478 ఆయుధాలను నేల కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొంది. కీవ్ తో పాటు దేశవ్యాప్తంగా 8 నగరాలపై దాడులు చేసింది రష్యా. ఈ దాడుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా 23 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సైతం ఉక్రెయిన్ పై రష్యా బిగ్గెస్ట్ ఎటాక్ చేసింది. 477 డ్రోన్ లు, 60 క్షిపణులతో దాడులు చేసింది. ఆ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై విరుచుకుపడ్డారు. పుతిన్ యుద్ధాన్ని కొనసాగించాలని యత్నిస్తున్నారని మండిపడ్డారు.

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

## మేం మద్దతిచ్చినా..

# పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

ఖర్గే ప్రసంగంచారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నుంచి ప్రతి కార్యకర్త కలిసిగట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అనే కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ సభను నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రధాని మోదీ తెలంగాణకు 11ఏళ్లలో ఏమీ ఇచ్చారో చెప్పాలన్నారు. మోదీ ప్రజలకు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. తెలంగాణలో కులగణన దేశానికి రోల్ మోడల్ అని ఖర్గే తెలిపారు. పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా కాంగ్రెస్ ఏం చెప్పిందో అది తప్పకుండా చేసిందని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాడతామని కాంగ్రెస్ అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. మోదీ, అమిత్ షా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ వాళ్లు దేశానికి, తెలంగాణకు ఏమీ చేయలేదని నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే దేశం చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. పాకిస్తాన్ ను ఏమో చేశామని చెప్పుకుంటున్న బీజేపీ నేతలు, యుద్ధాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఖర్గే సవాల్ చేశారు.

అమెరికా యుద్ధ నౌకల్ని పంపినా ఇందిరా బెదరలేదన్నారు. ఇందిరాగాంధీ పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేశారని, మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. 42 దేశాల్లో పర్యటించిన మోదీ ఇండియాలోని మణిపూర్ లో ఎందుకు పర్యటించడం లేదని నిలదీశారు. బీహార్ ఎన్నికల మీదున్న శ్రద్ధ దేశ భద్రత మీద లేదన్నారు. దేశం కోసం కాంగ్రెస్ లో చాలామంది ప్రాణాలు ఇచ్చారని, అలాంటివాళ్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లో ఉంటే చూపించాలని సవాల్ చేశారు. రాజ్యాంగం నుంచి దమ్ముంటే సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తీసేయాలన్నారు. సభకు ముందు, ఖర్గే గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక ఎన్నికల సన్నాహాలు, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క 18 నెలల పనితీరును సమీక్షించారు.

## స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తల గెలుపు బాధ్యత నాదే

### - ఎవరికి ఎవరి భయం వద్దు అందరికీ న్యాయం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా అంతా ఏకతాటిపైకి వచ్చి పని చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పక్క పార్టీ నుంచి వచ్చిన నేతలు, ఇప్పటికే ఉన్న నేతలతో విభేదాలు వద్దని సూచించారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని చెప్పారు. ప్రజల్లో ఉండి కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానని వివరించారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ ఎదుగుదల కోసం పని చేసవారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు రేవంత్ రెడ్డి. మహిళా రిజర్వేషన్ అమలు అవుతుందని వచ్చే ఎన్నికల్లో 50మందికిపైగా మహిళా నాయకులు అసెంబ్లీ అడుగు పెట్టబోతున్నారని అన్నారు. అందులో చాలా మంది మంత్రులు కూడా అవుతారని తెలిపారు. ఇప్పటి నుంచి ఆ దిశగా ఆలోచన చేసి ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని చేయాలని సూచించారు.

### - ప్రత్యర్థుల విమర్శలు తిప్పికొట్టండి

కాంగ్రెస్ పార్టీని పలచన చేయడానికి, ప్రజల్లో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయడానికి సోషల్ మీడియా వేదికగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు రేవంత్ రెడ్డి. వాళ్లెవరూ తెలంగాణలో కానీ దేశంలో ఉండటం లేదన్నారు. విదేశాల్లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. వాటికి గట్టిగానే కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఒక్క నాయకుడు కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ప్రజల్లో తిరుగుతూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణుల దెబ్బకు కల్వకుంట గడీలు కుంటలు కుంటలు అయిపోవాలని పిలుపునిచ్చారు.

### - నిలబడ్డాం ప్రజలను నిలబెట్టాం

కాంగ్రెస్‌కు అధికారం మూన్నాళ్ల ముచ్చటే అని ఎద్దేవా చేశారని, వారిలో వారు కొట్టుకొని ప్రభుత్వాన్ని పడగొట్టేస్తారని విశ్లేషణలు చేశారని రేవంత్ గుర్తు చేశారు. కానీ విజయవంతంగా ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. విఫలం అవుతామని ఎదురు చూసిన వాళ్లకు ఇది ఎదురుదెబ్బ అని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేమని కూడా సవాళ్లు చేశారని తెలిపారు. విజయవంతంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని వివరించారు. రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనంటూ నాటి సీఎం ప్రకటించారని తాము మాత్రం ఎంత వరి వేస్తే అంత బోనస్ ఇస్తామనని చెప్పి రైతులను రాజులుగా చేశామన్నారు. మహిళలకు కూడా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వారికి పథకాలు అందించడమే కాకుండా వారిని వ్యాపారవేత్తలుగా కూడా మారుస్తున్నామని అన్నారు. అన్నింటినీ వారినే భాగస్వాములను చేస్తున్నట్టు వివరించారు. ఆనాడు ఇందిరమ్మ పేదలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ళు, భూములు ఇచ్చిందని.. ప్రతి పేదవాని ఇంట్లో ఏదో రకంగా ఇందిరమ్మ పేరు వినిపిస్తూనే ఉందని తెలిపారు. అందుకే తాము ఎలాంటి పథకాలు మొదలు పెట్టినా ఇందిరమ్మ పేరు పెడతామని, పేదవాళ్ళ కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు పెడితే ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తున్నాయని మండిపడ్డారు. ఇందిరమ్మ వలెనే, ఆడపడుచులను తాము గౌరవిస్తామని.. అన్ని పథకాలలో మహిళలకే పెద్ద పీట వేస్తామని అన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూనే వారిలో స్కిల్‌ను కూడా డెవలప్ చేస్తున్నట్టు వెల్లడించారు. దీని కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు.

### - చర్చకు మోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా రెడీ

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఢిల్లీ నుంచి మోదీ, రాష్ట్రం నుంచి కేసీఆర్ ఎవరైనా వస్తే చర్చకు సిద్ధమని అన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలను ఉన్నంత నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. నాడు ఇందిర ఆశయాలకు తగ్గట్టుగానే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తున్నామని వివరించారు. నేడు ప్రతి రైతులు ఎంతోకొంత భూమి సాగు చేస్తున్నాడంటే నాడు ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలే కారణమని అన్నారు. అందుకే అలాంటి ఇందిర పేరును ఐదు రూపాయల భోజన పథకానికి పెడితే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వారిని బట్టలు ఊడదీసి కొడితే ఇందిరమ్మ గొప్పతనం తెలుస్తుందని ఘాటుగా స్పందించారు.

### - 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి బంగారు పతకాలు

వంద కోట్లకుపైగా జనాభా ఉన్న దేశంలో ఒలింపిక్స్‌లో పథకాలు సాధించకపోవడంపై రేవంత్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల ముందు ఇదో చిన్నచూపుగా అభిప్రాయపడ్డారు. అందుకే తెలంగాణలో స్పోర్ట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు రేవంత్ రెడ్డి. దీని కోసం స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. అందులో శిక్షణ పొందేవాళ్లు 2036 ఒలింపిక్స్‌లో కచ్చితంగా బంగారు పతకాలు సాధిస్తారని చెప్పారు.

# భూ సమస్యలపై చంద్రబాబు ఆగ్రహం

సత్యప్రసాద్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వివరాలు వెల్లడించారు. అక్టోబర్ రెండో తేదీ నాటికి ఫ్రీహోల్డ్ భూముల అంశాన్ని పరిష్కరిస్తామని మంత్రి వివరించారు. వైసీపీ ప్రభుత్వం భూముల రీసర్వే సరైన పద్ధతిలో చేయలేదని అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. ఫొటోల పిచ్చితో రీసర్వే చేశారని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా, ఎవరి హక్కులకు భంగం కలగకుండా భూముల రీసర్వే చేయిస్తున్నట్లు మంత్రి వివరించారు. అలాగే ఆగస్టు 15న రైతులకు కొత్త పాసు పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు.మరోవైపు రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో భూములు వివాదాల్లో ఉన్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే రూ.10 లక్షల కంటే తక్కువ విలువైన భూమిని సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వీలుందని వివరించారు. మరోవైపు భవిష్యత్తులో ఆధార్ లింక్, సర్వేనంబర్ లింక్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా భూసమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే భూములకు సంబంధించి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతులకు సలహాలు ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని భూములకు ఆధార్ కార్డు నంబర్, సర్వే నంబర్ల లింకేజీతో సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని అనగాని సత్యప్రసాద్ వివలరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 4.63లక్షల ఫిర్యాదులు వచ్చాయని.. వీటిలో 3.99 లక్షల ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఏపీ ప్రభుత్వం అనేక పౌరసేవలను అందిస్తున్న సంగతి తెలిసిందే. సుమారుగా 500 పౌరసేవలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నారు. ఆగస్ట్ 15 నాటికి ఈ సంఖ్యను 703కు పెంచాలని సీఎం చంద్రబాబు ఇటీవల ఆదేశించారు. ఈ క్రమంలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా భూసమస్యలకు చెక్ పెట్టే అంశాన్ని ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. "భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

# ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష

**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నీరసం, జ్వరంతో ఆస్పత్రిలో చేరిన భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ కోలుకున్నారు. తనను పరామర్శించేందుకు వచ్చిన నేతలతో ఆస్పత్రిలోనే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. ప్రజా సమస్యల గురించి చర్చించారు. యూరియా కొరత అంశం గురించి పార్టీ నేతల్ని అడిగి తెలుసుకున్నారు. పార్టీ నేతలు, ఉద్యమకారుల నుంచి కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. కేసీఆర్ గురువారం సాయంత్రం తీవ్ర జ్వరంతో యశోధా ఆస్పత్రికి వచ్చారు. ఆయనకు పరీక్షలు చేసిన డాక్టర్లు రెండు రోజులు ఆస్పత్రిలో అడ్మిట్ కావాలని సూచించారు. సుగర్ లెవల్స్ ఎక్కువగా సోడియం లెవల్స్ తక్కువగా ఉన్నట్లుగా పరీక్షల్లో తేలడంతో వాటిని సాధారణ స్థాయికి తెచ్చే ట్రీట్ మెంట్ ఇచ్చినట్లుగా మెడికల్ బులెటిన్ విడుదల చేశారు. ఉదయం కేటీఆర్ కూడా కేసీఆర్ ఆరోగ్యంపై ట్వీట్ చేశారు. సాధారణ చెకప్ కోసం ఆస్పత్రికి వెళ్లారని రెండు రోజులు ఆస్పత్రిలో ఉండమని డాక్టర్లు సూచించారని తెలిపారు. అంతకు ముందు ఉదయం కల్వకుంట్ల కవిత కూడా కేసీఆర్ ను పరామర్శించి వెళ్లారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కేసీఆర్ ను పరామర్శించారు. మేమిద్దరం కలిసి టిఫిన్ చేశారని కేసీఆర్ కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని మల్లారెడ్డి తెలిపారు. కేసీఆర్ ఇటీవల పలుమార్లు ఏఐజీ ఆస్పత్రిలో టెస్టులు చేయించుకున్నారు. నందినగర్ నివాసంలో మూడు రోజుల పాటు ఉండి, పరగడుపున చేయించుకోవాల్సిన టెస్టులను చేయించుకున్నారు. వయసు కారణంగా వచ్చిన కొన్ని సమస్యల కారణంగా ఇబ్బంది పడుతున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ మళ్లీ ప్రజా సమస్యలపై పోరాటానికి రాజకీయంగా మళ్లీ యాక్టివ్ అయ్యేందుకు కసరత్తు చేస్తున్నారు. బనకచర్ల ఇష్యూతో పాటు ప్రాజెక్టుల అంశంపై ఇటీవల అధ్యయనం చేస్తున్నారు. ఆయన ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రాజెక్టుల అంశాన్ని టేకప్ చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ రజతోత్సవ సభలో మాత్రమే ప్రసంగించారు. పూర్తి స్థాయిలో రంగంలోకి దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## 2029లో వైసీపీ

# ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తాం

గుండాయిజం చేయాలన్న ఆలోచనలు కనిపిస్తున్నాయని, సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తే మాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో శుక్రవారం రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రస్తుతం 11 సీట్లు గెలిచిన మీకు మేం గౌరవం ఇస్తున్నాం. మా పాలనలో ఏమైనా తప్పులుంటే చెప్పండి, సరిచేసుకుంటాం. అంతేగానీ, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం" అని అన్నారు. గతంలో వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్లా ఓడిపోయినప్పుడే ధైర్యంగా నిలబడి పోరాడామని పవన్ గుర్తుచేశారు. "అలాంటి మమ్మల్ని ఎదుర్కోవడానికి ఎంత దమ్ము కావాలో ఆలోచించండి. ఇప్పుడు 2029లో మా అంతు చూస్తామంటున్నారు. అసలు అప్పటికి మీరెలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు. తనకు వైసీపీలో ఏ ఒక్కరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని, కానీ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

# నాలాలు పొంగొద్దు.. వరద ముంచెత్తొద్దు

వినాయకనగర్ కాలనీలోని గడ్డి చేను స్థలానికి ఆనుకొని ఉన్న నాలాను పరిశీలించడానికి వెళ్లారు. అయితే నాలా వద్దకు వెళ్లే దారికి గేట్లు వేసి తాళాలు వేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని గమనించిన కమిషనర్ రంగనాథ్, గేటుకు వేసిన తాళాన్ని పగలగొట్టాలని అధికారులను వెంటనే ఆదేశించారు. ఈ సమయంలో ఆనంద్ రెడ్డి అనే వ్యక్తి హుటాహుటిన అక్కడికి రావడంతో.. గేటుకు తాళం వేయడం ఏ మాత్రం సరికాదని హైడ్రా కమిషనర్ ఆయనను తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం తాళాలు తీసి లోపలికి వెళ్లి, నాలా ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత వినాయక నగర్, కళ్యాణ్ నగర్ వద్ద ఉన్న నాలాలను కూడా ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. నాలాలను అడ్డుకుని నిర్మాణాలు చేపట్టడం, వ్యర్థాలు వేయడం వంటివి వరదలకు కారణమవుతాయని అలాంటి వాటిని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.

### - తక్షణమే ఆక్రమణలు తొలగిస్తాం..

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నాలా ఉన్న ప్రాంతంలో ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా, అక్కడ ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగిస్తామని అన్నారు. నాలా లోపల పేరుకుపోయిన స్లిట్‌ను (పూడికను) కూడా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారం రోజుల్లో స్థానిక కాలనీ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. నాలా మొత్తం పొడవునా డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరించి ఆక్రమణలను స్పష్టంగా గుర్తించే ప్రక్రియను చేపడతామని ఆయన వెల్లడించారు. నాలా ఆక్రమణల విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇది నగరంలో వర్షాకాలంలో తలెత్తే వరద సమస్యలను నివారించడంలో హైడ్రా నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ కఠినమైన వైఖరితో భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలకు చెక్ పెట్టాలని రంగనాథ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

# 13 పార్టీలకు ఈసీ షాక్

తమ పార్టీల పేరును రిజిస్టర్డ్ జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఈసీ పేర్కొంది. ఈ చర్యలు తీసుకునేందుకు గాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాల్లో ప్రచారం చేయడంతో పాటు ఆయా పార్టీలను జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీలోపు సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారుల నుంచి అందే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాజకీయ పార్టీల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఇలాంటి చర్యలు తీసుకుంది. నోటీసులు అందుకున్న పార్టీల్లో హన్మకొండ జిల్లాకు చెందిన తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ, జాగో పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, తెలంగాణ లోక్ సత్తా పార్టీ, తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం, యువ పార్టీ ఉన్నాయి. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, జాతీయ మహిళా పార్టీ, యువ తెలంగాణ పార్టీ, చివరగా వరంగల్‌కు చెందిన తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) కూడా నోటీసులు అందుకున్నాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చిన్న పార్టీల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

అగ్రవర్ణ నేతకు ముఖ్యమంత్రి పదవి, బీసీ వర్గానికి చెందిన తనకు పీసీసీ అధ్యక్ష పదవి, నలుగురు దళితులకు మంత్రివర్గంలో స్థానం, మరో దళిత నేతకు స్పీకర్ పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' పేరిట భారీ సభను నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ కొత్తగా పదవులు ఇచ్చిన నేతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ సభకు బయలుదేరిన

# ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు

ఆదిలాబాద్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం నిర్వహిస్తున్న మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు ఆదిలాబాద్ నుంచి శుక్రవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు కొండూరి రవి, సంతోష్, తదితరులున్నారు.

# పి హెచ్ డి సీట్ల కేటాయింపులలో బీసీ విద్యార్థులకు అన్యాయం

**న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నం - బొల్లెపల్లి స్వామి గౌడ్**

**ప్రభుత్వం బీసీలపై పగ పట్టింది, కక్ష సాధింపులు చేస్తుందా.?**



**ఓయూ (ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ వివిధ డిపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్న పి హెచ్ డి అడ్మిషన్ల కోసం సీట్ల కేటాయింపు ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని దీనివల్ల బీసీ విద్యార్థులకు చాలా తీవ్ర నష్టం జరుగుతుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే ఓయూ విసి కుమార్ స్పందించి బీసీ విద్యార్థులకు న్యాయం జరిగేలా పి హెచ్ డి సీట్ల కేటాయింపుల ప్రక్రియను సవరించాలని ఓయూ వీసీని బొలెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన రూపాలు చేపట్టడమే కాకుండ, న్యాయపోరాటానికి సిద్ధమవుతూ హైకోర్టులో ఛాలెంజ్ చేస్తామని బొలెపల్లి స్వామి గౌడ్ తెలిపారు. పి హెచ్ డి సీట్ల కేటాయింపులలో రిజర్వేషన్ల మ్యాట్రిక్స్ లో సీట్ల సంఖ్య సరైన విధంగా లేదన్నారు. జనాభాలో మెజార్టీ శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 29శాతం రిజర్వేషన్లను యూనివర్సిటీ అధికారులు తుంగలోకి తొక్కి బీసీ విద్యార్థులకు చాలా తీవ్ర అన్యాయం చేస్తున్నారు. దీనిపై తక్షణమే ఓయూ విసి కుమార్ స్పందించి నూతన సీట్ల మ్యాట్రిక్స్ ను రూపొందించి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని ఓయూ విసిని బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**- సమాజ సేవే లక్ష్యంగా "ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ"**

**- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం "ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో "స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర" అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహహించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, "గత 14 ఏళ్లుగా నిరంతరంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల్లో దేశభక్తిని, మహనీయుల జీవిత చరిత్రపై అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నాం," అని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు భవిష్యత్తులో స్వామి వివేకానంద, నేతాజీ, అంబేద్కర్, గాంధీజీ వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగి, సమాజంలో తమ పాత్రను బలపర్చాలని ఆకాంక్షించారు. అనంతరం యువజన సంఘాల అధ్యక్షులు అమిరిశెట్టి భూమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించి నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం, ఆత్మీయ సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు,స్వచ్ఛంద సంస్థ సభ్యులు తాళ్ళపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరంపర వైద్య మహా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా పండిట్ శ్రీనివాస్ గురూజీ




యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) పారంపర వైద్య మహా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు భోది ధర్మ ఆయుర్వేదిక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ గురూజీ ని నియమించినట్లు పరంపర వైద్య మహా సంఘం గౌరవ అధ్యక్షులు సజ్జన రమేష్ ప్రకటించారు. శుక్రవారం యాదగిరి గుట్ట లో జరిగిన పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర సమావేశంలో ఈ మేరకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పండిట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన గౌరవ అధ్యక్షులు సజ్జన రమేష్, అధ్యక్షులు మహర్షి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి బాధ్యతను తనకు ఇచ్చినందుకు సంఘం యొక్క కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతూ సంఘం యొక్క గౌరవాన్ని పెంచుతూ చట్టబద్ధత కోసం అనేక కార్యక్రమాలు అందరి సహకారంతో చేస్తానని సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధి కారి దుర్గా దేవి, కార్యవర్గ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అర్ధరాత్రి కరెంట్ సమస్యకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణ స్పందన

# - ప్రజల్లో ప్రశంసలు

**- ప్రజల పక్షాన అర్ధరాత్రి స్పందన**

**- ఆదర్శంగా నిలిచిన వేములవాడ ఎమ్మెల్యే ఆది**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలోని 7వ వార్డులో గురువారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో, ఈ సమస్యను స్థానికులు సామాజిక మాధ్యమం "ప్రెస్ అండ్ పొలిటికల్" వాట్సప్ గ్రూపులో పోస్టు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. తక్షణమే ఎమ్మెల్యే సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏ.ఈ.ని సంప్రదించి, సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. దీంతో తక్కువ సమయంలోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడింది. ప్రజా సమస్యలపై శీఘ్ర స్పందనతో, అర్ధరాత్రి అయినా జాప్యం లేకుండా స్పందించిన అదీ శ్రీనివాస్ తీరు సోషల్ మీడియాలో విశేషమైన ప్రశంసలు అందుకుంది. ప్రజా అవసరాలను గుర్తించే ప్రజాప్రతినిధిగా ఆయనకు స్థానికులు ప్రశంసించి,అభినందనలు తెలిపారు.

# ఎండు చేపలే కదా అనుకోవద్దు

## - చికెన్ కంటే వీటిలోనే ప్రొటీన్ ఎక్కువట



ప్రోటీన్ అనగానే చాలామందికి టక్కున గుర్తొచ్చేది చికెన్. ఫిట్నెస్ ప్రియుల నుంచి సాధారణ ప్రజల వరకు అధిక ప్రోటీన్ల కోసం చికెన్‌పైనే ఎక్కువగా ఆధారపడతారు. అయితే గ్రిల్డ్ చికెన్ కంటే రెట్టింపునకు పైగా ప్రోటీన్ అందించే ఆహారం మరొకటి ఉందని మీకు తెలుసా? అదే ఎండు చేపలు. రుచికరమైన ఈ ఆహారం ప్రోటీన్ విషయంలో చికెన్‌ను మించిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా వ్యవసాయ శాఖ (యూఎస్‌డీఏ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 100 గ్రాముల గ్రిల్డ్ చికెన్‌లో సుమారు 23 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. కానీ, అదే 100 గ్రాముల ఎండు చేపల్లో ఏకంగా 60 గ్రాముల కంటే ఎక్కువ ప్రోటీన్ ఉంటుందని తేలింది. చేపలను ఎండబెట్టడం వల్ల వాటిలోని నీటి శాతం తొలగిపోయి, పోషకాలు, ముఖ్యంగా ప్రోటీన్లు అధిక సాంద్రతలో ఉంటాయని నివేదికలు వివరిస్తున్నాయి. ఇది చికెన్‌తో పోలిస్తే రెట్టింపు కన్నా ఎక్కువ. కేవలం ఎండు చేపలే కాదు, ప్రోటీన్ అధికంగా ఉండే ఇతర ఆహార పదార్థాలు కూడా ఉన్నాయి. 100 గ్రాముల పర్మేసన్ చీజ్‌లో దాదాపు 35 నుంచి 38 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అదేవిధంగా, ట్యూనా చేపలో కూడా 100 గ్రాములకు 29-30 గ్రాముల ప్రోటీన్ ఉంటుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) వెల్లడించింది. శాకాహారుల కోసం గోధుమలతో చేసే సీతాన్‌లో కూడా 100 గ్రాములకు 30 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. కాబట్టి, ప్రోటీన్ కోసం కేవలం చికెన్‌కే పరిమితం కాకుండా, ఎండు చేపలు వంటి ప్రత్యామ్నాయాలను కూడా ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందించవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.?

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

# కిడ్నీ డ్యామేజి సైలెంట్ గా జరిగిపోతుందన్న నిపుణులు

**- ఈ 5 సంకేతాలతో జాగ్రత్త**



శరీర ఆరోగ్యానికి మూత్రపిండాలు (కిడ్నీలు) చాలా కీలకం. రక్తాన్ని శుద్ధి చేయడం, వ్యర్థాలను బయటకు పంపడం, రక్తపోటును నియంత్రించడం వంటి ఎన్నో ముఖ్యమైన పనులను ఇవి చూసుకుంటాయి. అయితే, కిడ్నీల పనితీరు నెమ్మదిగా తగ్గుతున్నప్పుడు కనిపించే ప్రారంభ లక్షణాలను చాలామంది గుర్తించరు. వాటిని సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి (సీకేడీ) ప్రారంభంలోనే కొన్ని హెచ్చరికలను గుర్తిస్తే, దాని తీవ్రత పెరగకుండా అడ్డుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తరచుగా కనిపించే అలాంటి ఐదు ముఖ్య లక్షణాలను ఇప్పుడు చూద్దాం.

**- నిరంతర అలసట, నీరసం**

కిడ్నీల పనితీరు మందగించినప్పుడు రక్తంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. దీనివల్ల శరీరంలోని శక్తి స్థాయిలు పడిపోయి, తీవ్రమైన అలసట, నీరసం కలుగుతాయి. అంతేకాకుండా, కిడ్నీలు 'ఎరిత్రోపోయిటిన్' అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల తయారీకి అవసరం. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ఈ హార్మోన్ ఉత్పత్తి తగ్గి రక్తహీనతకు దారితీస్తుంది. దీనివల్ల కూడా దీర్ఘకాలిక అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి ఎదురవుతాయి.

**- మూత్ర విసర్జనలో మార్పులు**

కిడ్నీ సమస్యలకు ఇది ఒక ప్రధానమైన తొలి సంకేతం. రాత్రిపూట ఎక్కువగా మూత్ర విసర్జనకు వెళ్లడం, మూత్రం నురగగా లేదా రక్తం రావడం, మూత్రం రంగు ముదురుగా మారడం వంటివి కిడ్నీలు దెబ్బతింటున్నాయనడానికి సూచనలు. మూత్రంలో ప్రోటీన్ ఎక్కువగా పోవడం వల్లే నురగ వస్తుంది. ఈ మార్పులను తేలిగ్గా తీసుకోకూడదు.

**- కాళ్లు, ముఖంలో వాపులు**

శరీరంలో పేరుకుపోయిన అదనపు సోడియం, ద్రవాలను బయటకు పంపడంలో కిడ్నీలు విఫలమైనప్పుడు శరీర భాగాల్లో వాపులు (ఎడెమా) వస్తాయి. ముఖ్యంగా కాళ్లు, చీలమండలు, కళ్ల చుట్టూ ఈ వాపు స్పష్టంగా కనిపిస్తుంది. చాలామంది దీనిని ఎక్కువ సేపు నిలబడటం వల్ల వచ్చిందని భావిస్తారు. కానీ, ఇది కిడ్నీల వైఫల్యానికి సంకేతం కావచ్చు.

**- చర్మంపై దురద, మార్పులు**

కిడ్నీ సమస్యల వల్ల కలిగే మరో అసాధారణ లక్షణం చర్మంపై నిరంతరం దురద (ప్రురిటస్) పెట్టడం. రక్తంలో వ్యర్థ పదార్థాలు, కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాల అసమతుల్యత కారణంగా ఈ దురద వస్తుంది. చర్మం పొడిబారడం, ఎలాంటి చర్మ వ్యాధి లేకుండానే తీవ్రంగా దురద రావడం వంటివి ఉంటే కిడ్నీల పనితీరును పరీక్షించుకోవడం అవసరం.

**- ఆకలి లేకపోవడం, నోరు లోహపు రుచి**

కిడ్నీల పనితీరు మందగించడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. రక్తంలో వ్యర్థాలు పెరగడం వల్ల ఆకలి మందగిస్తుంది. కొందరిలో నోరు లోహం రుచి కొట్టడం, వికారం, వాంతులు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ సంకేతాలు ఏవి కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

# మాజీ సీఎం రోశయ్య విగ్రహావిష్కరణ చేసిన ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి

**- హాజరైన మంత్రులు , ఏఐసీసీ నాయకులు, పార్టీ శ్రేణులు**

**- పాల్గొన్న ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**





హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి విగ్రహాన్ని రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారితో కలిసి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు. హైదరాబాద్ లక్డీకాపూల్ లో శ్రీ కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోశయ్యకు తెలంగాణ సర్కారు ఘన నివాళి సమర్పించింది. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, రోశయ్య కుటుంబ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు హాజరయ్యారు.

**ఆర్థిక మంత్రిగా రికార్డ్ :**

కొణిజేటి రోశయ్య కుటుంబ సభ్యులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 16 సార్లు ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిని ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జులై 4న 92వ జయంతి జరుపుకున్నారు. గతంలో రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా కూడా పని చేయడం విశేషం.

# ఇందిరమ్మ పాలన ఫలాలు ప్రజలకు కనిపిస్తున్నాయి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం**

**- సామాజిక న్యాయ సమరభేరి సభలో... ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన "సామాజిక న్యాయ సమరభేరి సభ" లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ఆయన మాట్లాడుతూ "రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త,నాయకుడు నిబద్ధతతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొన్నాయని వారు పేర్కొన్నారు. "ఇది కదా మేము కోరుకున్న పాలన అని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలు అవుతున్నాయి. ప్రతీ గడపకు కాంగ్రెస్ పాలన పట్ల ఉన్న నమ్మకాన్ని తీసుకెళ్లాలి" అని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం వంటి పథకాలు అందజేస్తున్నామని, ఇది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాధ్యమైందని వారు వివరించారు. నేటి సమావేశ సందేశాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు చేరవేయాలని పిలుపునిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే పార్టీకి గౌరవం తీసుకురావాలని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## టీచర్ లేక మూతబడిన పెంకులపాడు మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి మండలంలోని పెంకులపాడు గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్ టీచర్ లీవ్ పెట్టడంతో మూతబడింది. దాన్ని పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా తరచూ స్కూల్ మూతపడితే తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని వారు వాపోతున్నారు. టీచర్ లేకపోతే సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది ఎవరో ఒకరు అక్కడ డ్యూటీ చేయాలి. కానీ ఆ సిబ్బందిని పంపించాల్సిన మండల విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అలాగే పాఠశాల ప్రహరీ ఆనుకొని పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు బెడద కూడా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. పిచ్చి మొక్కలు కూడా తొలగించాల్సిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని మా పాఠశాలకు ఇలాంటి దుస్థితి మరలా పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## చెట్లను నాటండి ప్రకృతిని కాపాడండి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు లత, దుర్గాప్రసాద్, నాగేశ్వర్ నాయక్, శివరంజని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణలో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మొక్కలను శుక్రవారం నాటడం జరిగినది. వ్యవస్థాపకులు కేశవులు మాట్లాడుతూ"చెట్లంటే మన ఊపిరి మన ఊపిరికి స్వచ్ఛమైన ఆక్సి జన్ అందించాలి అంటే మొక్కలు చాలా అవసరం .కావున మనం మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటే ఈరోజు మీరు నాటిన మొక్కలే రేపు పెద్ద వృక్షంగా మారి ఎందరికో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుతోపాటు ప్రకృతి పరిరక్షణ కూడా నేర్చుకుంటే మీరు నిజమైన హీరోలవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరంజని, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సోల్జర్స్, లక్కీ, గుర్రప్ప, చెంగల్ రాయల్, హేమంత్, సుకుమార్, దేవ, లోకేష్, ఢిల్లీ, మౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్




శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఎప్పుడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని,యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన జీవో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో పెళ్లి మండపం వద్ద వంగవీటి రంగా 78వ జయంతి సందర్భంగా జన సేన నాయకుడు చంద్రశేఖర్ కొట్టే సాయి జన సైనికులు వంగవీటి రంగా 78వ జయంతి సందర్భంగా పెళ్లి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేసినారు.వంగవీటి రంగా కార్మికులకు ఒక శక్తి. ఆపద సమయంలో ఆంజనేయుడు మన వంగవీటి రంగా రంగా 78వ జయంతి పురస్కరించుకొని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి కాపునాడు శ్రీకాళహస్తి ఇన్చార్జ్ గరికపాటి చంద్ర మరియు జనసేన పార్టీ క్రియాశీల నాయకులు శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖ వ్యాపారస్తులు, కాపు బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు మరియు ఇతర సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు కలిసి సుమారు 5500 మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ వేడుక కనీవిని ఎరుగని రీతిలో కాపులంతా ఒక్కటై రంగా ని స్మరించుకోవడం అద్భుతం అని కాపు జాతికి వంగవీటి రంగా ఒక ఆణిముత్యం లాంటివాడని స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పుకున్నారు జోహార్ వంగవీటి రంగా జన సేన ప్రజలు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) క్రీస్తు శేషులు వంగవీటి మోహన్ రంగా కూడలి వద్ద ఘనంగా నిర్వహించిన వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి పట్టణం వంగవీటి మోహన రంగా సర్కుల్ వద్ద వంగవీటి రాధా రంగ మిత్రమండలి అధ్యక్షులు సిద్ధులు ప్రసాద్ శ్రీకాళహస్తి బలిజ సోదరులు ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వంగవీటి మోహన్ రంగా కి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు కార్మికుల బంధువు బడుగు వర్గానికి ఆశాజ్యోతిగా నిలిచిన వంగవీటి మోహన్ రంగా జయంతి.వంగవీటి మోహన్ రంగా గతించి దశాబ్దాల కాలం అవుతున్న కూడా ఈరోజుటి కూడా రంగా ని స్మరించుకున్నారు అంటే ఆయన అందించిన సేవా కార్యక్రమాలు.విజయవాడ సిటీలో చుట్టుపక్కల ఎక్కడైనా కూడా ఏ కార్మికుడికి ఈ సమస్య వచ్చినా కూడా వెతుక్కుంటూ వెళ్లే వ్యక్తి ఎవరంటే అది వంగవీటి మోహన్ రంగా ని ఆ విధంగా ప్రతి కార్మికులకి ఇంట్లో ఒక పెద్ద అన్న మాదిరిగా నిలబడడం జరిగింది.ఈ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదట బీబీసీ ఛానల్ లో ప్రసారమైన వ్యక్తి గురించి ఎవరంటే అది వంగవీటి మోహన్ రంగా అది కూడా ఆయన హత్య గురించి ప్రసారమైంది ఒక సాధారణమైన ఎమ్మెల్యే హత్యకు గురైతే రాష్ట్రంలో ఇంత దిగ్బంతం జరిగింది అని యవత్తు ప్రపంచాన్ని కూడా దృష్టిలోకి మార్చిన వ్యక్తి ఎవరంటే అది వంగవీటి మోహన్ రంగా ఒక్కడే అని తెలియజేశారు.అటువంటి వ్యక్తి ఆశయాలు అనుగుణంగా మనమందరం పనిచేయాలా అని తెలియజేశారు. మొట్టమొదటి జిల్లాలో శ్రీకాళహస్తిలోనే వంగవీటి మోహన్ రంగా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఆయన ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చినారు. అదేవిధంగా వంగవీటి మోహన్ రంగ వచ్చేసరికి కులస్తులు ఉన్న ఏ పార్టీ అయినా కూడా ఏ పార్టీలో ఉన్న వంగవీటి మోహన్ రంగ కార్యక్రమానికి అందరూ రావాలని ఒక ఆలోచన తీసుకురావడం సిద్ధులు ప్రసాద్ ప్రయత్నంలో ఒక భాగం అయింది. అందరం ఒకే వేదిక పైకి రాకపోతే రాబోయే రోజుల్లో నష్టపోయేది ఈ కులం. శ్రీకాళహస్తిలో ముఖ్యంగా ఈ కులం మీదే పెద్ద ఎత్తున కుట్ర కుతంత్రాలు జరుగుతున్నాయి. ఈ కులము మీదైన ఆర్థికంగా మూలాలను దెబ్బ తీయాల్సిందిగా చూస్తున్నారు ఈ కులము చెందిన వ్యక్తులు ఉద్యోగాలు ఊడదీస్తున్నారు వాటన్నిటికీ వేదిక ఉంది ఒకరోజు ఉంది ఆరోజు చూసుకుంటాం ఆరోజు మాట్లాడదాం వాటన్నిటికీ కూడా త్వరలోనే పరిష్కారం చూపించబోతున్నాం కాబట్టి సంఘంలో కలసి ఉండడం మన అందరిదీ బాధ్యత ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వంగవీటి రాధా రంగ మిత్రమండలి అధ్యక్షులు సిద్ధులు ప్రసాద్ మాట్లాడుతూ రాధా రంగా మిత్రమండలి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధరామారావు సూచనలు మేరకు వంగవీటి రంగా 78వ జయంతోత్సవం ఇక్కడ విచ్చేసిన బలిజ సోదరులు రంగా అభిమానులు సహకారంతో ఘనంగా చేసుకున్నాం రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మరియు బడుగు బలహీన వర్గాలకు ఏ విధంగా అండగా ఉన్నాడు. తెలియజేసినాడు రాష్ట్రంలో రెండు లక్షల ఇరవై రెండు వేల విగ్రహాలు ఉన్న ఒక మహొన్నత వ్యక్తి ఎవరంటే క్రీస్తు చేసిన శ్రీ వంగవీటి మోహనరంగా మాత్రమే కడకు బడుగు బలహీన వర్గాల వారి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వటంలో ఆలస్యం చేస్తున్న అప్పటి ప్రభుత్వం కు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో వారు తెల్లవారుజామున 4:30 కు హత్య చేయబడినాడు వారి లోటు బడుగు బలహీన వర్గాల వారికి తీరనిలోటు అని తెలియజేస్తూ వంగవీటి మోహన్ రంగా ఒక బలిజ కులస్తుడు కాకుండా పేద బలహీన వర్గాలకు కార్మిక సోదరులకు అందరికీ కూడా సేవా కార్యక్రమాలు చేసేవాళ్లు. ప్రతి కులస్తుడు మనసులో గుర్తుండిపోయేలాగా వంగవీటి మోహన్ రంగా హృదయములో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బలిజ సోదరులకు రంగా అభిమానులకు ఇతర కులస్తులకు మతస్తులకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా మాజీ కౌన్సిలర్ కోలా గోవర్ధన్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ డివి నారాయణ, అంజూరు వెంకటేష్ బాబు, సిద్ధులు జయబాబు, బలిజ సంఘం అధ్యక్షులు ఉప్పు కృష్ణయ్య, బలిజ సంఘం కార్యక్రమాలు నిర్వహణ అధ్యక్షులు పూల కృష్ణమూర్తి, పూడి రవి, చిలుకా గోపి, పగడాల రాజు, చింతామణి పాండు, కంటా ఉదయ్ కుమార్, సూరగాలి రమేష్, సూర సురేష్, సాధన మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, చక్రాల మురళి, శ్రీపురం సుధాకర్,ఉత్తరాది శరవణ కుమార్, వల్లం గోపి, చిరంజీవులు, మగరాల గణేష్, అంజూరు కృష్ణ, వేలూరు రమేష్, అంజూరు వెంకీ, గంగాధరం,జనార్ధన, బాలాజీ,మధుర సతీష్, కంద్రిగ భాస్కర్, పసుపులేటి నవీన్, దుమ్ము రాయల్, కటికం చందు, మున్నా రాయల్, రవి, ఢిల్లీ రాయల్, రవి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని బాలికల ఉన్నత పాఠశాల కు 25 వేల రూపాయలు అందజేత..

**ఒజ్జల గణేష్ పురోహితులు..**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలకు 25000 రూపాయల పాఠశాల సామాగ్రి అందజే చేసినారు ఆమ్నాయ వర్ధిని సేవా సంస్థ మంథని వారి ఆధ్వర్యంలో తరగతి గది ఫర్నిచర్ కొనుగోలు కొరకు 25000 రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలతకు సంస్థ నిర్వాహకులు ఒజ్జల గణేష్ అయ్యగారు, నల్లగొండ హరి, గణపతి, దేవర్ల శైలేష్, నల్లగొండ వెంకన్న , వెంకట్, శివ సృజన్ ,దత్తు , ఆదిత్య అందజేశారు. సేవా దృక్పథంతో పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే ఫర్నిచర్ కొనుగోలు కొరకు అందజేసిన ఆమ్నాయ వర్ధిని సేవా సంస్థకు విద్యార్థుల తరఫున పాఠశాల తరఫున విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పోచమ్మ తీర్థాలు నిర్వహించిన బట్టివాడ మున్నూరు కాపు సంఘం

**-పోచమ్మ, మహాలక్ష్మిఅమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, తాతమ్మ తీర్థాలు**




జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలోనే మొట్ట మొదట వెలసిన వాడ బట్టి వాడ, ఇది జగిత్యాల పాత బస్టాండు నుండి గొల్లపల్లి వైపు వెళ్ళే రోడ్డు ప్రక్కన గల అతి విశాలమైన వాడ. ఇక్కడ మున్నూరు కాపుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అందరూ ఐక్యతతో ఎన్నో సంవత్సరాల పూర్వం బట్టివాడ మున్నూరు కాపు సంఘం ఏర్పరుచుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ కార్యక్రమాలలో భాగంగా, జగిత్యాల బట్టివాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తీర్థాలు నిర్వహించారు బట్టివాడ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం. ఈ కార్యక్రమంలో బట్టివాడ మున్నూరు కాపు సంఘం కార్యవర్గంతో పాటు సభ్యులు పాల్గొన్నారని తెలిపారు.

## ఆకట్టుకున్న అర్జున తపస్సు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) నిమ్మకాయల కోసం తోపులాట శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధం ఆలయమైన ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు కన్నుల పండువగా నిర్వహించారు. అర్జున తపస్సు ఉత్సవానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్తజనం తరలివచ్చారు. ఆలయం నుంచి అర్చకులు వైష్ణవి కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తర్వాత అర్జునుడు తపస్సు కోసం తాటి మాను పై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేశారు. అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరడంతో వీటి కోసం భక్తులు ఎగబడ్డారు. విభూదితో కలిపిన ఈ నిమ్మకాయల్ని తింటే దీర్ఘకాలంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందని నమ్మకం. ఈ కారిక్రమం లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి,సతీమణి రిషితా రెడ్డి, ఈవో టి. బాపి రెడ్డి, డిఎస్పీ కె. నరసింహామూర్తి,ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ బంగారం డబ్బులకు మహిళలు మోసపోవద్దు సిఐ నాగార్జున రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జూన్ 23తేదీన ఓమహిళకు ఇద్దరు వ్యక్తులు మాయ మాటలు చెప్పి నగలుదోచుకున్న కేసును, నేడు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం ఛేదించారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జూన్ 23తేదీన శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ మహిళకు ఇద్దరు వ్యక్తులు మాయ మాటలు చెప్పి నగలుదోచుకున్న కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారు గుజరాత్ రాష్ట్రనికి చెందిన కిషన్, న్యూ డిల్లీ కి చెందిన శామ్ లాల్ అనే వ్యక్తులు ఒక బాలుడు ఉన్నారు. ఈ నిందితులు గతంలో ఇలాంటి దొంగతనాలు హైదరాబాదులో చేసి శిక్ష కూడా అనుభవించారన్నారు. అయినా వారి నేర ప్రవృత్తులో మార్పు రాకుండా శ్రీకాళహస్తిలో కూడా అలాంటి నేరానికి పాల్పడ్డారు.ఈ కేసును విచారణ చేస్తుండగా వారు శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నారని సమాచారం రావడంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 114 గ్రాముల బంగారు నగలు వాటి విలువ సుమారుగా 11 లక్షల ఉంటాయని వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు తీసుకెళు తున్నట్లు రెండవ పట్టణం సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

## హై స్కూల్ మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ

**- రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూమయ్య**



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామములో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించుచున్న మధ్యాహ్న భోజనం పథకమును జగిత్యాల రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూమయ్య మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాలను పరిశీలించారు. పాఠశాల లో గల కిచన్ షెడ్డును,స్టాక్ రూమ్ ను పరిశీలించి భోజన సమయంలో విద్యార్థిని,విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మెను ప్రకారం భోజనం పెడుతున్నారు అని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయలు, పాఠశాల లోని ఉపాధ్యాయులు ఫాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలు సీజ్

**- సిఐ కరుణాకర్, ఎస్ఐ మల్లేష్**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు**

**-డి.ఎస్.పి రఘు చందర్ సూచనలు**



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాలను సీజ్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, నూతన నెంబర్ ప్లేట్లనే బిగిస్తూ,ఇకముందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# “దొడ్డి కొమురయ్యను మరవదు ఈ గడ్డ:తిరుపతి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ చరిత్రలో పుటల్లోకి ఎక్కిన ప్రజాపోరాటమైన తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమ బావుటా ఆ యువ కిశరం.తరతరాలుగా కట్టు బానిసత్వంతో ఉన్న జనసామాన్యం పిడికిళ్లు బిగించి చేసిన తిరుగు బాటుకు ఆయన్నే స్ఫూర్తి అని కొని ఆడారు భాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి. ప్రజలంత ఒక్కటై ఘడిలను కూల్చిన పోరాటం. కొమురయ్య ఇచ్చిన నినాదమే.తన బలిదానంతో జన పోరాటానికి దారి చూపించింది.అలాగే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపినా లెలేత మీసాల,నవ యవ్వన వీర యోధుడు మన దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. అతడే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట బావుటా! ఆయన మరణం నైజాం ప్రభువుల బెనుకులో వనుకు పుట్టించి,విప్లవ తిరుగు బాటుకు తెర లేపిన నాయకుడు దొడ్డి.ఆయన మరణం ఎంతోమంది ఉద్యమ వీరులకు కర్తవ్య బోధ చేసింది. ప్రజల తరతరాల దాస్య శుంకలాల విముక్తి కోసం ఆయుధం పట్టేలా చేసింది.భారతదేశంలోనే ప్రజా పోరాటాలకు ధృవతార తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దొరల అరాచకాలను భరించలేక సామాన్యులే సాయుధులై దొరల గడిలను కూల్చేసిన ఘనత ఆయనదే! అలాగే కొడవళ్ళు,గొడ్డల్లు, కత్తులు,బరిసెలు,తూపాకులు, గునుపాలు అందుబాటులో ఉన్న ఆయుధాలను చేతులో పెట్టుకొని నిజం ప్రైవేటు సైన్యం రజాకార్లను దొరల తొత్తులుగా ఉన్న వ్యక్తులను తరిమి తరిమి కొట్టిన నేపథ్యం తెలంగాణ పల్లెల్లది.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాల లాగా ఎగిసిపడే కెరటం దొడ్డి కొమురయ్య అని ఏనుగుల అన్నారు.సామాన్య కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమురయ్య గొర్ల కాపరి.నాటి దొర ఆగడాలను చూసి రగిలిన చైతన్యంతో విసునూర్ దేశ్ముక్ రౌడిలను ఎదిరించి,వారి నాటు తూపాకుల్లో నుంచి వచ్చే తూటాలకు బెదరకుండా ఎదొర్చిన వీరుడు,ఆయన సాహసంతో వీరత్వంతో విజృంభించిన సాధరణ రైతు కూలీ జనం దొరలపై తిరగబడ్డడానికి కారణం మన దొడ్డి కొమురయ్య అని తెలిపారు.నిన్న ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో భాజపా బోయిన్ పల్లి శాఖ తరపున దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి సీనియర్ నేత ఏనుగుల తిరుపతి.ఈ కార్యక్రమంలో శేఖర్,అరుణ్, రమేష్,హర్జీత్ సింగ్,చిన్న, అంజయ్య నగర్ కుర్మ సంఘం అధ్యక్షుడు దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేడే పర్యటన

- మంథనిలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలు



**మంథని ( ప్రశ్న న్యూస్)** రేపు ఉదయం 8-30 నిమి..లకు మంథని జూనియర్ కాలేజీ మైదానంలో 35 లక్షల నిధులతో నిర్మించబోతున్న సింథటిక్ (ప్లాస్టిక్) టెన్నిస్ కోర్ట్ మరియు 10 లక్షలతో మైదానంలో చిల్డ్రన్ పార్క్ శంకుస్థాపన చేయనున్నారు ఉదయం 9-00 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలో బోయిన్ పేట వద్ద ఎకో పార్క్ లో 12 లక్షల తో నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవ ము చేయనున్నారు ఉదయం 9-30నిమి..లకు మంథని , రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల ప్రభుత్వ పాఠశాలలకు సిఎస్ఆర్ కింద 650 డ్యూయల్ డెస్క్ మరియు చైర్స్ ను జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో మంత్రి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేయనున్నారు, మరియు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో 58 లక్షలతో సీడ్స్ ఎన్జీవో ద్వారా నిర్మించిన అధునాతనమైన డిజిటల్ క్లాసులను, లైబ్రరీని ప్రారంభోత్సవము చేయనున్నారు ఉదయం 10 గంటలకు మంథని రావుల చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు 4 కోట్ల 5 లక్షల 50వేలతో బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు ఉదయం 10-30 నిమిషాలకు మంథని మున్సిపాలిటీ పోచమ్మ వాడ పాలకేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభోత్సవం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టోర్స్ ను సందర్శించనున్నారు ఉదయం 11 గంటలకు మంథని అయ్య గార్ల చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు 2 కోట్ల 99 లక్షలతో బ్యూటిఫికేషన్ పనులకు గౌరవ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు

ఉదయం 11 -30 గంటలకు సీతారామ సేవా సదన్ వారి సౌజన్యంతో మంత్రపురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థముక్తిదామం గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం మంత్రి చేతుల మీద ప్రారంభోత్సవం చేయనున్నారు మధ్యాహ్నం 12 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి వద్ద నిర్మించబోతున్న 2 కోట్ల యాభై ఐదు లక్షలతో 33/11 కెవి సబ్ స్టేషన్ (విద్యుత్ ఉపకేంద్రం గంగపురిలో శంకుస్థాపన చేయనున్నారు ?

# బహుజనులందరు ఏకం కావాలి: కల్వకుంట్ల కవిత

బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో కవితను కలిసిన జర్నలిస్టులు

- బహుజనులు రాజ్యాధికారం సాధించాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బహుజన జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కవితను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. బిసి ఉద్యమానికి మద్దతుగా నిలిచిన కవితకు బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యులు మద్దతుగా ఉంటామని చెప్పడంతో కవిత ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్ సుందర్ ని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బహుజన రాజ్యం రావాలని, బహుజనులందరూ ఏకం కావాలని, జూలై 17 తేదీన జరిగే రైలు రోకో కార్యక్రమాన్ని బహుజనలందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటి వరకు జర్నలిస్టులకు న్యాయం జరిగిన దాఖలు లేవని,జర్నలిస్టుల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళల కృషి చేస్తానని బహుజన జర్నలిస్టుల ఫారమ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ ఏకం కావాలని జర్నలిస్టుల సమస్యలపై అందరం కలిసికట్టుగా పోరాడాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్ సుందర్, జర్నలిస్టులు ఓంకారం సంతోష్ రాజ్, కందుకూరి ప్రశాంత్, వేణుగోపాల్ గౌడ్, ప్రభాకర్ బత్తుల, కార్తీక్, పోలగోని రాజేష్ గౌడ్, బాలకృష్ణ, సద్దాం, ప్రసాద్, సుభాష్ మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందాలి




**నాచారం(ప్రశ్న న్యూస్)** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధిసరైన మార్గమని లయన్స్ క్లబ్ 320హెచ్ జిల్లా గవర్నర్ లయన్ గంప నాగేశ్వర్ రావుపేర్కొన్నారు. నాచారం లోని సావర్కర్ నగర్ లో లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వర రావు మాట్లాడుతూ శిక్షణ పూర్తిచేసుకొని అతివలు మరొకరికి మార్గదర్శకంగా నిలవాలని, ఒకరికొకరు చేయూతనందించుకుని ఆర్థికంగా ఎదగాలనిసూచించారు. లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ అధ్యక్షుడు లయన్ చంద్ర మోహన్ మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా 50 మందికి పైగా శిక్షణ ఇవ్వబడుతున్నారు. శిక్షణ పూర్తిచేసుకొన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 50 శాతం సబ్సిడీ లో కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కాబినెట్ సెక్రటరీ లయన్ కమలాకర్ ముస్త్యాల, ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ యమ్ ఎస్ ప్రకాష్, పారడైస్ క్లబ్ సభ్యులు, సావర్కర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకరమణ రెడ్డి, సెక్రటరీ బొగ్గారాపు రమేష్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# రామచందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు

**నాచారం(ప్రశ్న న్యూస్)** బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులు అయిన రామచందర్ రావు ను వారి నివాసంలో కలసి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బిరాధర్ హన్మంత్,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, నవీన్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, క్రాంతి కుమార్,శ్రీధర్ రెడ్డి, నవీన్ కుమార్ చింటు, పాపి రెడ్డి,మంజుల వాణి, అరుణ,కళావతి, పార్వతి, నాచారం డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ 79వ వర్ధంతి ని మేడ్చల్ లో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ జిల్లా కురుమ యువ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పెంజర్ల స్వామి యాదవ్,బత్తుల శివ కుమార్ యాదవ్,మర్రి శ్రీనివాస్ రెడ్డి,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,పానుగంటి రవీందర్,రామన్నగారి సంతోష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి తదితరులు పాల్గొన్నారు

# రోడా అవార్డులలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల రోటరాక్ట్ క్లబ్ మెరిసింది



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఇటీవల జరిగిన రొడా 2025 అవార్డులలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల రోటరాక్ట్ క్లబ్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. కమ్యూనిటీ సేవ, వినూత్న ప్రాజెక్టులు జట్టు కృషికి దాని అంకితభావానికి నిదర్శనంగా ప్రతిష్టాత్మకమైన బెస్ట్ క్లబ్ గ్రూప్ 3 అవార్డుతో క్లబ్ యొక్క అత్యుత్తమ పనితీరును గుర్తించారు.క్లబ్ యొక్క సాధనతో పాటు, అనేక మంది సభ్యులు వ్యక్తిగత గుర్తింపులను పొందారు. రోటరాక్టర్ సందీపికా పాతర్లపాటి రోటరాక్టర్ తుషార్ అగర్వాల్ వరుసగా స్టార్ ప్రెసిడెంట్ మరియు స్టార్ సెక్రటరీ గా నామినేట్ అయ్యారు. రోటరాక్టర్ ఐశ్వర్య ఉత్తమ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ అవార్డును పొందగా, రోటరాక్టర్ దుర్గి అక్షయ ఉత్తమ మహిళా రోటరాక్టర్ అవార్డును అందుకున్నారు. డిఆర్ఆర్ సైటేషన్లో 5-స్టార్ రేటింగ్తో క్లబ్ యొక్క కృషి మ శ్రేష్ఠత పట్ల నిబద్ధతకు మరింత గుర్తింపు లభించింది. ఈ విజయం క్లబ్ యొక్క అసాధారణ పనితీరు రోటరాక్ట్ మిషన్ పట్ల దాని అంకితభావానికి ప్రతిబింబం. కమ్యూనిటీ సేవ, ప్రాజెక్ట్ అమలు, జట్టు కృషితో సహా వివిధ రంగాలలో దాని అత్యుత్తమ కృషికి క్లబ్ అనేక ప్రశంసా పత్రాలను కూడా అందుకుంది. సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి వారి అవిశ్రాంత ప్రయత్నాలు, నిబద్ధత ఫలించాయి.

# “జై బాపు - జై భీం - జై సంవిధాన్” సభకు బోయినిపల్లి మండలం నుంచి భారీగా కాంగ్రెస్ నేతల తరలింపు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ చూపిస్తూ, “జై బాపు జై భీం జై సంవిధాన్” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు భారీగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విచ్చేయగా, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు పెద్ద సంఖ్యలో సభకు తరలివెళ్లారు.సభకు తరలి వెళ్లినవారిలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, మాజీ ఎంపీటీసీలు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, పిట్టల రమేష్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్,కాంగ్రెస్ నాయకులు కొప్పుల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హుస్సేన్, నల్ల మోహన్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, ఎండీ రఫీ, జాగిరి వెంకటేష్,ధర్మయ్య తదితర నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.ఈ సభలో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువల పరిరక్షణ, బహుజన సమాజ హక్కుల సాధనపై దృష్టి పెట్టి, ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ప్రసంగాలు చేశారు.

## స్థానిక రైతాంగం వ్యవస్థ పై బ్యాంకు మేనేజర్ సంపూర్ణ అవగాహనతో రైతాంగానికి మేలు జరుగుతుంది

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులు : మల్లారపు చందు**

**- కెడిసిసి బ్యాంకు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన గుంటి సాయికుమార్‌కు ఘన సన్మానం**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని కెడిసిసి బ్యాంక్ శాఖ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల కేంద్రానికి చెందిన, స్థానికులు గుంటి సాయి కుమార్‌ను ఆనంతపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లారపు చందు మాట్లాడుతూ "గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కెడిసిసి బ్యాంకు కీలక పాత్ర పోషిస్తోంది. మేనేజర్‌గా గుంటి సాయికుమార్ బాధ్యతలు స్వీకరించడం సానుకూల పరిణామం.స్థానికులు, స్థానిక రైతాంగ వ్యవస్థ పై సంపూర్ణ అవగాహనతో, అనుభవంతో రైతులకు మరింత మేలు జరుగుతుందని ఆశిస్తున్నాం," అని అన్నారు.అనంతరం నూతన బ్యాంకు మేనేజర్ గుంటి సాయికుమార్ మాట్లాడుతూ "రైతులకు సకాలంలో రుణాల మంజూరు, అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. సమర్థవంతమైన పాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంతపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పర్శ మల్లేశం, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### హైదరాబాద్ సభకు బయలుదేరిన

## ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు

ఆదిలాబాద్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం నిర్వహిస్తున్న మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు ఆదిలాబాద్ నుంచి శుక్రవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు కొండూరి రవి, సంతోష్, తదితరులున్నారు.

## సమాజాభివృద్ధి కోసం లక్కీశ త్యాగం

బోథ్,: లంబాడి-బంజారా సమాజ అభివృద్ధి కోసం లక్కీశ బంజారా ఎంతో త్యాగం చేశారని మాజీ సర్పంచి గజానంద్ నాయక్ అన్నారు. శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలో లక్కీశ బంజారా 445వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో %బాజా% చైర్మన్ సురేష్ ఆడే, నర్సింగ్ మొరే, సికిందర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య

## వర్ధంతి కార్యక్రమం

నిర్మల్, : నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావి ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, అధికారులు నరసింహ, రమణ, విష్ణు, శ్రీకాంత్, రాజేశ్వర్ ఉన్నారు

## హైదరాబాద్ కు వెళ్లిన లక్షెట్టిపేట నాయకులు

ఖానాపూర్, : హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సభకు లక్షెట్టిపేట తాలూకాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించే రాష్ట్ర మహాసభకు శుక్రవారం వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## గ్రామాలలో కొనసాగుతున్న పీర్ల పండగ

ముథోల్, : జన్నారం మండలంలోని పలు గ్రామాలలో పీర్ల పండుగ భక్తిశ్రద్ధల మధ్య ప్రజలు నిర్వహించుకుంటున్నారు. మొహరంను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నిర్వాహకులు పీర్లను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు మొక్కలు తీర్చుకున్నారు. మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామాలలో అగ్నిగుండం చుట్టూ భక్తులు, ప్రజలు తిరుగుతూ మొక్కులు సమర్పించారు.

## చిన్నారుల" తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ

చొప్పదండి,: చొప్పదండి పట్టణంలో శుక్రవారం ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థులు "తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు బోనాలతో, పిల్లలు పెద్దల వేషధారణతో ఆడుతూ పాడుతూ కనువిందు చేశారు. తెలంగాణలో బోనాల పండుగ విశిష్టతను తెలిపే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి



కరీంనగర్,: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణ కేంద్రంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కమిటీ సభ్యులు, కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో ఐద్వా పర్యటన.!



సత్తుపల్లి,: పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికు ఆర్టీసీ బస్ స్టాండు దూరంగా ఉండటం చేత ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా ఉందని సర్కారు దవాఖానా వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నేత శీలం కరుణ బృందం అధికారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తాం

ఖమ్మం, : ఖమ్మం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారిణి జ్యోతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూలే జయంతి నాటికి ఆయన చిత్రపటాలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తామని శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడేపల్లి కృష్ణమాచారి ఉన్నారు.

## మధిర మండల కాంగ్రెస్ నేతలు చలో హైదరాబాద్

మధిర, : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ %ఎల్బీ% స్టేడియంలో జరగనున్న గ్రామ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు భారీ బహిరగ సభలో పాల్గొనేందుకు మధిర మండలం నుంచి బస్సులను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వరదలపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

పాలేరు, : వర్షాలు కురుస్తున్న నేపథ్యాన మున్నేరు వరదలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %ఖవీజ% కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఖమ్మం కాల్వొడ్డు వద్ద మున్నేరు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వలంటీర్లను మోహరించాలని సూచించారు.

## కాంగ్రెస్ నాయకులు చలో హైదరాబాద్

వైరా, : సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే మీటింగ్ కార్యక్రమానికి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తప్పుడు కేసు పెట్టడం వల్లే

## చనిపోతున్నా అంటూ యువకుడు సూసైడ్

ములుగు, : ములుగు జిల్లా చల్వాయిలో విషాదం చోటు చేసుకుంది. సోషల్ మీడియా పోస్టులపై వివాదం నేపథ్యంలో చుక్కా రమేశ్ (29) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందిరమ్మ ఇల్లు పొందలేదని ఆవేదనకు గురైన రమేశ్ వాట్సాప్ గ్రూపులో లబ్ధిదారుల వివరాలు పోస్ట్ చేస్తూ వచ్చాడు. ఒక పోస్టుపై వాగ్వాదం ఏర్పడటంతో పోలీసులు హెచ్చరించగా, రమేశ్ మనస్తాపంతో ఉరివేసుకున్నాడు. 'నాపై తప్పుడు కేసు పెట్టడంతో చనిపోతున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు.

### బాధిత కుటుంబానికి

## ఎల్ ఓసి అందజేసిన ఎమ్మెల్యే



వర్ధన్నపేట,: వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల పరిధిలోని వనమాలకనపర్తి చెందిన సింగారపు మొండయ్య కుమార్తె సింగారపు ప్రియాంజలి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబానికి రూ. 2, 25, 000/-ల (రెండు లక్షల 25 వేల రూాజ ) కాపీని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

### చలో హైదరాబాద్‌కు తరలి వెళ్లిన

## కాంగ్రెస్ మండల నాయకులు

మహబూబాబాద్,: గ్రామ కమిటీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి చలో హైదరాబాద్ కు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, సోషల్ మీడియా విభాగం, యువజన నాయకులు తరలి వెళ్లారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నర్సంపేట, : నిరుద్యోగ సమస్యలపై ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మొదటి 2 సంవత్సరాల్లోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు.

## నల్గొండలో స్కూల్ విద్యార్థుల ధర్నా

మునుగోడ,: బెస్ట్ అవైలబుల్ స్కీం కింద సీటు వచ్చిన విద్యార్థులకు స్కూల్ బుక్స్ ఇవ్వట్లేదని, స్కూల్ ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని నల్గొండలోని ఆల్ఫా స్కూల్ ముందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శుక్రవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ నరసింహ ఫీజులు కట్టాలని విద్యార్థులకు చెబుతున్నారని, దానికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నాం అని వారు తెలిపారు

# పాశమైలారం ఘటన..

## 31 మృతదేహాలను గుర్తించాం

పటాన్‌చెరు, : పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనపై కలెక్టర్ ప్రావీణ్య ప్రకటన విడుదల చేశారు. ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని, 38 మంది మృతి చెందారని వెల్లడించారు. ఇప్పటి వరకు 31 మంది మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఆసుపత్రి నుంచి ఇప్పటివరకు 12 మందిని డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. 23 మంది చికిత్స పొందుతున్నారని, ఇంకా 9 మంది కార్మికుల ఆచూకీ తెలియలేదన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మెదక్, : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. లబ్ధిదారుడు లంబ శ్రీనివాస్ తండ్రి కిష్టయ్యకి 60 వేల రూపాయలు చెక్కుని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లంబరాజు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో

## మాట్లాడిన ఎమ్మెల్యే

దుబ్బాక, : చేగుంట నుండి భూంపల్లి వస్తున్న క్రమంలో ఇబ్రహీంపూర్ వద్ద ఆర్టీసీ బస్సును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రయాణిస్తున్న వారితో బస్సు సౌకర్యం గురించి మాట్లాడారు. సమయానికి బస్సులు రావడంలేదని ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సరిపడా బస్సులు లేకపోవడంతో ఉచిత ప్రయాణం కష్టంగా మారిందన్నారు.

## విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

సిద్దిపేట, : ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించాలని ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

### హైదరాబాద్ బయలుదేరిన

## జడ్చర్ల కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల, : హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రం నుండి శుక్రవారం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

## అగ్నిప్రమాదం 100 నాటు కోళ్లు మృతి

నారాయణపేట,: నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పెద్ద పోర్ల గ్రామంలో అగ్నిప్రమాదంలో 100 నాటు కోళ్లు మృతి చెందాయి. సాపాలి లాచప్ప అనే రైతుకు చెందిన రెండు కాడెద్దులు, 100 నాటు కోళ్లు ఉన్నాయి. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 100 కోళ్లు మృతి చెందాయి. ఈ ప్రమాదంలో తన ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## జూరాలకు 1, 10, 000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో..

వనపర్తి, : వనపర్తి జిల్లా అమరచింత మండలం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు మళ్లీ వరద పెరిగింది. 60 వేలకు తగ్గిన వరద ప్రవాహం ఎగువ నుంచి 1,10,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 6:19 గంటల నుంచి వరద ప్రవాహం క్రమేపి పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 317 మీటర్లు కాగా, ఐదు గేట్లు ఎత్తి 98 వేల క్యూసెక్కుల నీటిని శ్రీశైలానికి వదులుతున్నట్లు తెలిపారు.

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

## జయంతి వేడుకలు

నల్లగొండ, : నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొనిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

### మిర్యాలగూడలో దొడ్డి కొమరయ్య

## వర్ధంతి కార్యక్రమం



మిర్యాలగూడ, : మిర్యాలగూడ పట్టణం బీసీ భవనంలో బీసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాక ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో దొడ్డి కుమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ సంఘం నాయకులు, జ్వాలా, కస్తూరి ప్రభాకర్, బంటు కవిత, కే సురేష్ యాదవ్, ఊరి బండి శ్రీనివాస్, పున్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ వారి అవగాహన కార్యక్రమం



**ఇందల్వాయి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,( ఐ పీ ఎస్) ఆదేశాల మేరకు, నిజామాబాద్ పోలీస్ సిఐ డిచ్పల్లి ఆధ్వర్యంలో ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందల్వాయి గ్రామంలో జెడ్ పి హెచ్ యాస్ స్కూల్ లో డ్రగ్స్, మత్తు పదార్థాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలు అందించబడ్డాయి. మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు,మత్తు పదార్థాలు జీవనాన్ని నాశనం చేస్తాయి,మాదకద్రవ్యాల వినియోగం నేరం – చట్టపరమైన శిక్షకు లోనవుతారు యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి ,ఆన్లైన్ మోసాలపై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు ఫోన్ చేయండి.

## ఏఐసీసీ నేత కేసి వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం లో శుక్రవారం నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభలో పాల్గొనడానికి హైదరాబాద్ నగరానికి విచ్చేసిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిరువురూ కాసేపు పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక న్యాయ కార్యక్రమాలపై ఈ సమావేశం కొనసాగిందని సమాచారం. పార్టీ మార్గదర్శకత్వం పై కేంద్ర నేతల సూచనలు, భవిష్యత్ కార్యాచరణపైననూ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

## "సామాజిక న్యాయ సమరభేరి"లో ఏఎంసీ ఛైర్మన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "సామాజిక న్యాయ సమరభేరి సభ"ఈ కార్యక్రమానికి జంటనగరాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలను భారీ సంఖ్యలో హైదరాబాద్లో ఉన్న "ఎల్బీ స్టేడియం"కి బయలుదేరారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే నేతృత్వంలో సుమారు ఐదు వేల మంది భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరంఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో కంటోన్మెంట్ పరిధిలో ఉన్న ప్రజలు,పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు జై తెలంగాణ కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.అలాగే గ్రేటర్ హైదరాబాద్ లో మాటల తూటాలతో ప్రత్యర్థులను బెంబేలెత్తుస్తున్న మల్కాజిగిరి మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతు రావు.ఆయన ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువత పోట పోటిగా ర్యాలీలో పాల్గొని జై ఎంహెచ్ఆర్ అంటూ పెద్ద పెద్ద నినాదాలతో రోడ్లు దద్దరిల్లాయి.అలాగే "సామాజిక న్యాయ సమరభేరి సభ"కు నిన్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరైతున్న నేపథ్యంలో ఎంహెచ్ఆర్ పిలుపు మేరకు "డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ సుమారు వంద మంది తో ర్యాలీలో పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రెస్ క్లబ్ కోఆర్డినేటర్‌గా రావు నాగిరెడ్డి

- ప్రెస్ క్లబ్ ఆవరణలో మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ పూర్తిస్థాయి కమిటీ నియామకం



**పీర్జాదిగూడ (ప్రశ్న న్యూస్)** మేడిపల్లి ప్రెస్ క్లబ్ నియమ నిబంధనలకు లోబడి సంఘాన్ని సంఘటితం చేస్తూ జర్నలిస్టుల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కోఆర్డినేటర్ గా నూతనంగా ఎన్నికైన రావు నాగిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం కొరకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఔన్నత్యాన్ని కాపాడుతూ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అభివృద్ధి, ఆరోగ్య భద్రత వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. కోఆర్డినేటర్ గా ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ పెద్దలకు, సహచర జర్నలిస్టు మిత్రులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంతిని చంపిన రాంబాబు

- గొంతునులిమి హత్య : ఏసీపీ శంకర్ రెడ్డి
- భార్యను కాటికి పంపిన కసాయి భర్త రాంబాబు
- మేడ్చల్‌లో దారుణ ఘటన
- హత్యగా నిర్ధారణ - అనుమానంతోనే హత్య

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** అనుమానం పెనుభూతమైంది. ఏ పరిస్థితిలోనూ నీ తోడు వీడిపోను అని పెళ్లినాడు చేసిన ప్రమాణాలకు కాలం చెల్లాయి. అనుమానంతో రోజు రోజుకు ఆలీపై కోపం, అసహనం పెరిగి, కాటికి పంపే స్థాయికి చేరుకుంది. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో భర్త భార్యను గొంతు నులిమి హత్య చేసి, ఐదు నెలల చిన్నారికి త ల్లిని లేకుండా చేశాడు. భార్య చనిపోయిందని నిర్ధారించుకున్న ఘటనా స్థలం నుంచి భర్త పారిపోయాడు. ఈ దురాగతం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేఎల్ఆర్–ఎన్‌జేఆర్ నగర్‌లో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్లోని కందుకూరు మండలం ముప్పల గ్రామానికి చెందిన రాంబాబుతో ప్రశాంతి (22) వివాహం ఏడాదిన్నర కిందట జరిగింది. ఐదు నెలల పాప ఉంది. రాంబాబు వృత్తి రీత్యా మేస్త్రీగా పని చేస్తున్నాడు. నెల రోజుల కిందట మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్–ఎన్‌జేఆర్ నగర్‌లో అద్దెకు ఉంటున్నారు. పెళ్లి అయిన నాటి నుంచి రాంబాబుకు ప్రశాంతిని అనుమానంతో వేధిస్తున్నాడు. ఈ విషయమై తరుచుగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతుండేవి. కుటుంబ పెద్దలు ఇరువురికి నచ్చచెపుతూ వచ్చారు. పాప పుట్టిన తర్వాత అయినా రాంబాబు మారకపోతాడా అని భావించారు. అయితే అతడిలో ఏమాత్రం మార్పు రాలేదు. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా ఇరువురి మధ్య గొడవ జరిగి, రాంబాబు భర్తను గొంతు నులిమి హత్య చేశాడు. చనిపోయిందని గుర్తించాక ఐదు నెలల పాపను అక్కడే వదిలేసి పారిపోయాడు. శుక్రవారం ఉదయం బంధువులు రాంబాబుకి ఫోన్ చేయగా ఫోన్ స్విఛాఫ్ వచ్చింది. దీంతో వారు ఇంటికి వచ్చి చూసేసరికి ప్రశాంతి మృతి చెంది, నేలపై పడి ఉంది. ఐదు నెలల పాప పక్కన ఏడుస్తూ కనిపించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు.

### హత్యగా నిర్ధారణ :

అనుమానాస్పద స్థితిలో ప్రశాంతి అనే మహిళ మృతి చెందిన సమాచారం అందుకున్న ఏసీపీ శంకర్ రెడ్డి, ఎస్ఐలతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించాడు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, ప్రశాంతిని భర్త రాంబాబు హత్య చేసినట్టు నిర్ధారించారు. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ జరిగి, ప్రశాంతిని భర్త గొంతు నులిమి హత్య చేసినట్టు తేల్చారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కేఎల్ఆర్–ఎన్‌జేఆర్ నగర్‌లో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు వచ్చిన సమాచారంతో ఘటనా స్థలాన్ని సందర్శించామన్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలిస్తే గురువారం ఇరురువు గొడవ జరిగినట్టు తెలుస్తుందన్నారు. భార్య గొంతుపైన ఉన్న గుర్తులను బట్టి భర్త గొంతు నులిమి చంపినట్టు భావిస్తున్నామన్నారు. క్లూస్ టీం



ద్వారా ఆధారాలను సేకరించామని తెలిపారు.

### అనుమానంతోనే హత్య :

ఏడాదిన్నర కిందట ప్రశాంతిని రాంబాబు ఇచ్చి వివాహం చేశామని, అప్పటి నుంచే అనుమానాంతో వేధిస్తున్నాడని ప్రశాంతి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానంతో తరుచుగా మా కూతురుతో రాంబాబు గొడవపడే వారన్నారు. పాప పుట్టాక మారుతాడని కాపురానికి పంపించామన్నారు. మా బిడ్డకు భర్త అంటే ఎనలేని అభిమానామని, అది కూడా గుర్తించకుండా హత్య చేశాడని రోదిస్తూ చెప్పారు. మా మనువరాలికి తల్లిని లేకుండా చేశాడని, ఐదు నెలల పాప పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీ రేణుకాఎల్లమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ



బల్కంపేట్ (ప్రశ్న న్యూస్) కొలిచిన వారికి కొంగుబంగారమై నిలిచి నిత్య పూజలందుకుంటున్న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లీ కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. గత మంగళవారం నాడు కోలాహలతో కన్నుల పండుగగా జరిగిన ఉత్సవంలో లక్షలాధి మంది భక్తులు అమ్మ కళ్యాణాన్ని వీక్షించి పులకించి పోయారు. శ్రీ ఎల్లమ్మ తల్లీ కళ్యాణోత్సవ సందర్భంగా బల్కంపేట ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. కళ్యాణోత్సవ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, భక్తుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నప్రసాధ వితరణ చేసారు. ఈ నేపధ్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ సేవ సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున్న అన్నప్రసాద వితరత చేసినట్లు సేవా సమితి అధ్యక్షులు బి.నాగేష్, ప్రధాన కార్యదర్శులు. ఆర్.సతీష్, వి.సత్యనారాయణ,వి.దుర్గా ప్రసాద్ లు తెలిపారు. ఈ సందర్బంగా బి.నాగేష్ మాట్లాడుతు మంగళవారం తెల్లవారుజాము నుండే భక్తులు తండోపతండాలుగా బల్కంపేట ఆలయానికి రావడంతో ఈ ప్రాంతమంతా జనసంద్రంగా మారిందని, తమ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్ర వద్ద భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాధ వితరణతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేసామని తెలిపారు. తము నిర్వహించిన అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గోని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరున ధన్యవాధాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వి.క్రిష్ణ (కిట్టు) కళాధర్ రెడ్డి, బి.లింగం, వి.నరహరి,వి ప్రభు కుమార్, మన్నె



కిషోర్, జే. శ్రీనివాస్, వి.విన్ను, శబరీ, కే.శేఖర్, యం.అంజనేయులు యాదవ్, సిఎచ్. విజయ్ ప్రకాష్, పి.కిరణ్ కుమార్, ఏ.నరేష్, జే.నవీన్, బి.శశివర్ధన్, శ్రీనివాస్, అర్.దీక్షిత్, వెంకటేష్ యాదవ్, బి.విజయ్, యం.మహేష్, బి.విజయ్ కుమార్, కే. నాగరాజు గౌడ్,పి.హర్షక దత్త తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల దిశగా కృషి చేయాలి

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి : బండి సంజయ్
- ఏకలవ్య గురుకులానికి 5.14 కోట్ల నిధుల మంజూరు
- మర్రిమడ్లలో అదనపు మౌళిక వసతుల పనులకు భూమిపూజ





**కోనరావుపేట/వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గం, కోనరావుపేట మండలంలోని మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కి రూ.5.14 కోట్లతో చేపట్టిన అదనపు మౌళిక వసతుల నిర్మాణానికి శుక్రవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి బండి సంజయ్ కి మార్చ్‌పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను మంత్రి పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అలాగే ఏఐ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 5.14 కోట్ల రూపాయల వ్యయంతో స్టాఫ్ క్వాటర్స్, కాంపౌండ్ వాల్, సీసీ రోడ్లు, లైటింగ్, బాలురు%–%బాలికల వార్డెన్ గృహాల నిర్మాణం చేపడుతున్నాం" అని తెలిపారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే, తాము నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వమిచ్చే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సాంకేతికత అవగాహనతో సమకాలీన సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు."ఏకలవ్య పాఠశాలల నుంచి మంచి పౌరులు తయారై, దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు తమ వంతు పాత్ర పోషించాలి" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,



ప్రజాప్రతినిధులు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి లో చేరనున్న ఈటెల ముఖ్య అనుచరుడు రామిడి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** బిజెపి పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కి బీజేపీ అధ్యక్ష పదవి రానందుకు మనస్థాపం చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు అల్వాల్ వెంకటాపురం నాయకులు రామిడి వెంకటరెడ్డి తదితరులు గత రెండు రోజులుగా జాగృతి నాయకురాలు కవితతో చర్చలు జరపడం చూస్తుంటే, ఏ క్షణమైనా జాగృతి లో చేరడం ఇక లాంచనమే.? మా నాయకుడు ఈటెల రాజేందర్ కి గౌరవం దక్కనప్పుడు బిజెపి పార్టీ లో మాకు భవిష్యత్తు లేదని ఆవేదన చెందినట్టు సమాచారం. తెలంగాణ జాగృతి లో చేరాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

## తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగరేద్దాం: రామ్ చందర్ రావు

### కార్యకర్తలే పార్టీకి బలం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతనంగా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు ని ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు కలిసి పూలమాల తో సత్కరించి, శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలు లేనిదే పార్టీకి బలం లేదని ప్రతి కార్యకర్తకు సమన్యాయం జరుగుతుందని బీసీలకు బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, బొమ్మ గౌని రఘుపతి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు వేములకొండ వెంకన్న గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, ఏవి చారి ,పెంటాజి ,పూల కృష్ణ, వెంకటయ్య అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చులు ఉంటాయా.?

## - గేటు వాచ్ మెన్ దగ్గరి నుంచి క్లీనర్ వరకు మామూళ్ళు ఇవ్వాల్సిందే

- డబ్బు ఇస్తేనే మర్యాదా ఇస్తారు రోగిని పట్టించుకుంటారు
- సిబ్బందికి డబ్బులు ఇవ్వకుంటే అసలు రోగులను పట్టించుకోరు
- రోగులపై మనసు లేని డాక్టర్ల బూతు మాటలు
- ప్రభుత్వాసుపత్రిలో అధ్వాన్నంగా మారిన వైద్యం
- ప్రభుత్వ జీతాలు లక్షలలో తీసుకుంటారు సేవ మాత్రం అస్సలు చేయరు
- అడుగడుగునా పేద ప్రజల ప్రాణాలపై డాక్టర్ల, సిబ్బంది నిర్లక్ష్యం
- జీతాలు లంచాలు తీసుకోవడానికి తప్ప సేవ చేయాలన్న మనసు లేని వాళ్ళు
- ప్రభుత్వాలు మారిన ముఖ్యమంత్రిలు మారిన వైద్యశాఖ మంత్రులు మారిన ఇక్కడ పరిస్థితి మారదు
- ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితి మార్చే దమ్ము ధైర్యం ఉన్న ప్రజాప్రతినిధులు ఎప్పుడు వస్తారు
- కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రం పేద ప్రజలకు అందని కనీస వైద్యం, గొప్పలు చెప్పుకోవడం ఎవరికోసం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నేటి కాలంలో ఖరీదైనది అంటే విద్య, వైద్యమే. ప్రస్తుతం కాలంలో విద్య, వైద్యం పేదవాడికి అందని ద్రాక్షగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఉచితమని వెళితే.. పప్పులో కలేసినట్టే అవుతోంది. కాసుల వర్షం కురిపిస్తేనే.. జీవితమన్నట్టుగా ఉంది ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి. నిజానికి చెప్పాలంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం వృద్ధి చెందింది. కొంతమంది మనసున్న డాక్టర్ల్ ప్రేమాగా పలుకరిస్తున్నప్పటికీ చిరు ఉద్యోగులు మాత్రం రోగులనే కాదు, రోగితో పాటు ఉంటున్న సహచరులను కూడా అనేక ఇబ్బందికి గురి చేస్తున్నారు. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఇంటికి చేరే వరకు చిరు ఉద్యోగులకు డబ్బులు రోజు వారిగా కట్టాల్సిందే.. గేట్? దగ్గర వాచ్? మెన్? దగ్గర నుంచి వార్డు తూడ్చుడానికి, ఉడ్వాడానికి వచ్చిన వారితో పాటు రోగికి సహాయం చేయడానికి వీల్ చేర్లో తీసుకెళ్లే వ్యక్తి వరకు వరుసగా డబ్బులు పంచుకుంటూ పోవాలి అంతే ఆయన అలా తయారు చేశారు వ్యవస్థను మార్చే నాధుడు లేకుండా పోయాడు. గతిలేకో.. వేరే ఊరునుంచి తప్పని పరిస్థితుల్లో వచ్చి జాయిన్? అయినా వారు ఉంటే వాళ్లు ఇక చుక్కలు చూడాల్సిందే.. చూపిస్తారు సిబ్బంది. అలాంటి పప్పులేమి ఉడకవు ఈ రోజువి రేపటివి కలిపి ఇస్తావా రేపు చెప్పు అంటూ ఏదో వారికి బాకీ ఉన్నట్టుగానే అడుగుతున్నారు. అలా కూడా ఇవ్వలేదంటే ఇక వారు అసుపత్రిలో ఉన్నంత కాలం కత్తి మీద సాములా ఉండాల్సిందే.. వారికి ఏ అవసరం వచ్చిన అస్సలు పట్టించుకోరు. డాక్టర్? చూసి వెల్లిన, డాక్టర్? చెప్పినా వేరే వారు ఉన్నారు సార్? వాళ్లకి అయ్యాక వీళ్లని తీసుకువస్తామని సునితంగా డాక్టర్? కి చెప్పి పెషేంట్? ఏ పరిస్థితిలో ఉన్నా వాళ్లు తప్పించుకుంటున్నారు. ఇలా ఎన్ని రోజులుంటే అన్ని రోజులు అందరికీ డబ్బులు పంచుకుంటూ పోవాలంటే ఎలా అని రోగులు, రోగి సహచరులు లబోదిబో మంటున్నారు. వారు అడిగినంతా ఇచ్చామో ప్రేమను పంచుతున్నారు. ఒకవేళ లేవని చెబితే మీరు ఎలా బయటికి వెళ్తారో నేను చూస్తానని దర్జాగా బెదిరింపులకు పాల్పడుతున్నారు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్కోసారి కాళ్లు పట్టుకున్నా జాలి చూపించడం లేదు. భార్య భర్తలు ఇద్దరే ఉన్న అది ముసలి వారైన సరే వారికి మాత్రం పైసా ఇవ్వాల్సిందే లేదంటే రోగులకు అంతే సంగతులు.




### డెలివరి వార్డు డాక్టర్ల బూతు మాటలు..

ఇక జిల్లాల వారి అసుపత్రుల్లో అయితే డాక్టర్ల బూతు మాటలు వినడానికి కూడా మనస్సు ఒప్పుకోదు అంత గలీజ్? గా మాట్లాడుతున్నారు. తొమ్మిది నెలలు కడుపులో బిడ్డను బరువు అనే బాధ లేకుండా అమ్మా అనే పిలుపుకు అరాట పడుతూ ఎన్నో కోరికలతో ఆసుపత్రిలోకి వెళ్లిన గర్భిణీలకు డాక్టర్ల మాటలు నరకం చూపిస్తున్నారు. నిజానికి ఆమె పురటి నొప్పులతో పడుతున్న బాధలు ఓ పక్కైతే.. డాక్టర్ల బూతు మాటలు ఓ వైపు. ఓ రకంగా చెప్పాలంటే వీళ్లు చేసిన (ఎంబీబీఎస్ అంటే.. మనుసులను బూతు మాటలతో ఏడిపించడమా.?) అనే ప్రశ్నలు రాక మానవు. డాక్టర్లు అచ్చమైన తెలుగులో స్వచ్ఛమైన పలుకులు పద భంగం లేకుండా.. పలుకుతున్నారు. వాటిని బహుశా.. ఆ స్త్రీ పల్లెటూల్లో ఉన్న వినలేక పోవచ్చు. కారణం ఏంటంటే.. ఆమె కనీసం అత్తమామలతో కలిసి ఉండడమో ఊళ్లో ఎవరైనా వింటారేమో అనే భయమైనా ఉండి ఉండాలి. అలాంటి స్త్రీ ఈ డాక్టర్ల మాటలు వింటే.. వీళ్లు నిజంగా చదువుకున్నారా.. లేదా అనే అనుమానాలు రాక మానదు..

ఛీ ఛీ.. ఈ బిడ్డ కోసం నేను ఇన్ని మాటలు పడాలా.. అంటూ.. మనస్సు పారేసుకోకుండా ఉండలేక పోతున్నారు. పురటి నొప్పుల బాదలు విడిచి మనస్సు నొప్పితే.. కన్నీల్లు కారుస్తుందామే.. బిడ్డను కనడం పక్కన పెట్టి ఏడవడం మొదలు పెడుతున్నారు.

#### ప్రభుత్వ ఆసుపత్రిలో పెషెంట్ ఆత్మహత్య

జనవరి 22న మహాబూబ్? నగర్? జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పెషెంట్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం అందరికీ తెలుసు. దామరగిద్ద మండలం కందన్? పల్లికి చెందిన నారమ్మ(32 ) తీవ్ర జరంతో మహబూబ్ నగర్? ప్రభుత్వ అసుపత్రిలో చేరింది. చేరిన మరుసటిరోజు అనగా మంగళవారం నాడు ఆమె వాష్? రూంకి అని వెళ్లి ఎంత ఆత్మహత్య చేసుకుంది. దీనికి కారణం సోమవారం రాత్రి అసుపత్రిలో చేరిన నారమ్మ రాత్రి డ్యూటీ నర్సులు వైద్య సేవల అందించేటప్పుడు నారమ్మ తిట్టడంతో అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు కలగజేసుకుని బాధిత కుటుంబ సభ్యులను సముదాయించి. కేసు నమోదు చేసుకున్నారు.

### రోగులపై డాక్టర్ల, సిబ్బంది దురుసు ప్రవర్తన..

డాక్టర్లు ప్రాణాలు కాపాడే దేవుళ్లని ప్రజలు నమ్ముతున్నారు. డాక్టర్ల దగ్గర ఎలాంటి నిజాలు దాచుకోకుండ చెప్పేస్తారు. తమ రోగానికి తగిన మందులిచ్చి ప్రాణాలు కాపాడుతారని నమ్మకంతో డాక్టర్లు మాత్రం అందుకు బిన్నంగా రోగులను వారి మాటలతో ఇబ్బందులకు గురిచేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తున్నారు. ప్రాణాలు కాపాడే వారే ప్రాణాలు తీసే వారైతే సామన్య ప్రజల బతుకు ఎలా ఆలోచించాలి. ఇలా అన్ని చోట్ల జరగడం లేదు. నిజానికి ప్రస్తుతం ప్రబుత్వ వైద్యంలో చాలా మార్పులు వచ్చాయి. సేవలు అందుకుని సంతోషపడేవారు కూడా చాలా మంది ఉన్నారు. కొన్ని చోట్లల్లో ముఖ్యంగా జిల్లాల ప్రబుత్వ ఆసుపత్రుల్లో మాత్రం డాక్టర్ల భూతు పురణాలు చెప్పుకోలేనివనే చెప్పాలి. ఇది స్వయంగా నాకు జరిగిన సంఘటన నేను గర్భవతిగా ఉన్నప్పుడు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ నిమిత్తం వెళ్లాను. అక్కడ నేను నొప్పిని భరిస్తూ.. ఏడుస్తేనే నిల్చునున్నాను. ఇంతలో డాక్టర్? లోపలికి పిలిచి చెకప్? చేస్తుంది. నేను అమ్మా అని గట్టిగా అరిచాను. నొప్పి తట్టుకోలేక కానీ ఆ డాక్టర్? నన్ను గలీజ్? గా తిట్టారు. నేను మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాను. ఎలా అంటే డాక్టర్?లు పెషేంట్? పల్లెటూరి వారైతే ఇంకా పచ్చిగా మాట్లాడుతున్నారు. అప్పుడు కాని నొప్పి ఇప్పుడెందుకు అవుతుందని.. వేరే మహిళను తిట్టడం నేను చెవులారా విన్నాను. ఇటువంటిదే మా అక్కకు మహబూబ్? నగర్? ఆసుపత్రిలో జరిగింది. మా అక్క అయితే చెప్పేసింది అందుకే నేను ప్రభుత్వ ఆసుపత్రికి రానని.. నేను అలా చెప్పలేను.. ప్రభుత్వ పాఠశాలలపై, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం తీసుకురావడమే నా కర్తవ్యం. చివరిగా డాక్టర్లు తమ నోటిని అదుపులో పెట్టుకుని తాము ఒక స్త్రీ అని, తను కూడా అలాంటి పురటి నొప్పులు భరించే పిల్లల్ని కన్నమని గుర్తించి గర్భిణీలకు తగిన సాయం చెయ్యాలని నిండు మనస్సుతో కోరుకుందాం.

# రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు

## - జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో పాదాచారుల, వాహనాదారుల ఇక్కట్లు
## - రహదారి సమస్యలపై స్పందన లేకపోతే ఇక కాలనీలో పరిస్థితి ఏమిటి

**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలో సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. మున్సిపల్, జలమండలి, విద్యుత్ అధికారులు సమస్యల్ని గాలికి వదిలేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకోసమే ఎక్కడి సమస్యలు అక్కడనే వెక్కిరిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానిక కార్పొరేటర్లు పట్టించుకోకపోవడంతో అధికారులు మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. అందులో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలోని చౌరస్తా వద్ద రహదారిపై డెక్కన్ హోటల్ ముందు డ్రైనేజీ గత వారం రోజుల నుండి ఏరులై పారుతున్న జలమండలి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలవారి మెయింటెనెన్స్ లో భాగంగా మ్యాన్ హోల్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి అందులో ఉన్న మట్టి తీస్తే ఎక్కడ మ్యాన్ హోల్స్ పొంగే పరిస్థితి ఉండదు కానీ అలా మెయింటెనెన్స్ చేయకుండానే సిబ్బంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రహదారిపై డ్రైనేజీ పొంగడంతో వాహనాదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నడవలేని పరిస్థితి నెలకొన్నదని దానితోపాటు విపరీతమైన దుర్గంధం రావడంతో ముక్కు మూసుకొని వెళుతున్న పరిస్థితి నెలకొన్నది. సరే వర్షాకాలం నిర్వహణ శూన్యం కావడంతో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని దీనిపై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన అసలు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తార్నాక జలమండలి కార్యాలయంలో సిబ్బంది, ఇన్చార్జీలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్య వస్తే పట్టించుకోకుండా కాలక్షేపం చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది. అదే ఎవరైనా మామూళ్లు ఇస్తే వాళ్ళ పనులు ఆగమేఘాల మీద సిబ్బంది చేయడంతో పాటు గతంలో అనేక అక్రమ డ్రైనేజీ కలెక్షన్లు, అక్రమ నీటి కలెక్షన్లు ఇచ్చిన ఘనత కూడా ఇక్కడ సిబ్బందికి ఉంది. ఇక్కడ సిబ్బంది గత కొంతకాలంగా ఇక్కడే పాతుకుపోవడంతో వాళ్ళ అవినీతి అంతా ఇంత కాదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి తార్నాక రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ సమస్యను వెంటనే తీర్చాలని నెలవారి మెయింటెనెన్స్ సక్రమంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# పది తర్వాత చదువు ఆపొద్దు.. ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

## - యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఇంటర్మీడియట్ విద్యపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఎక్కడ, ఏ కోర్సులో ప్రవేశం పొందారో కచ్చితంగా ట్రాక్ చేయాలి. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పక్కాగా వివరాలు నమోదు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని అధికారులు మంత్రికి వివరించారు. యూడైస్ నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ఆగస్టు 7వ తేదీ నుంచి 'అక్షర ఆంధ్ర' (ప్రాజెక్ట్ అఅ) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు. అదేవిధంగా, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇబ్బందులు లేకుండా, వారికి భాషా సబ్జెక్టుల మార్కులను మిగిలిన సబ్జెక్టుల మార్కుల సగటుగా పరిగణించాలని మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొలువుల కోసం నిలదీస్తే ఈడ్చేస్తారా ?

## - కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కి నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ, నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్‌కు అధికారం వచ్చాక జాబ్ క్యాలెండర్ గుర్తే లేదా..? చలో సెక్రటేరియట్ భగ్నం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందే నిర్బంధించారు. సెక్రటరియేట్ కి తమ గోడు చెప్పుకునేందుకు వచ్చిన వాళ్ళని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నరలో పట్టుమని పదివేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తయిన 60 వేల ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే, మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు కేటీఆర్. నిరుద్యోగులను అక్రమంగా అరెస్టు చేసి వాళ్ళ గొంతులు నొక్కలేరు. వెంటనే వాళ్ళందర్నీ బేషరతుగా విడుదల చేసి, సీఎం ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షల మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం అని కేటీఆర్ హెచ్చరించారు.

# మహంకాళి బోనాలకు భారీ ఏర్పాట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఉజ్జయిని మహంకాళి బోనాలకు అంతా సిద్ధమవుతోంది. ఈ ఉత్సవాలపై అన్ని శాఖల అధికారులతో నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ రివ్యూ నిర్వహించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో.. అమ్మవారి బోనాల జాతరను విజయవంతం చేస్తామని చెప్పారు. బోనాలు, రంగం కార్యక్రమం కోసం 1500 మంది పోలీస్ సిబ్బందిని మోహరిస్తున్నట్టు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు, బోనాలతో వచ్చే మహిళలకు మొత్తం ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది కూడా డీజేలకు అనుమతి లేదని.. ఫలహారం బండ్లు ఊరేగించేవారు తమను సంప్రదిస్తే వారికి బందోబస్తు ఏర్పాటు చేస్తామని రష్మీ పెరుమాళ్ తెలిపారు. భక్తుల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ వసతి కల్పిస్తున్నట్టు చెప్పారు. జూలై 13, 14వ తేదీలలో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588